THE ANDHRA PATRIKA, MADRAS.

త్వరపడండి! త్వరపడండి!
టూ మేసాయర్ (మార్క్ ట్వేన్) వెల 2-0-0
కొంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం : శ్రీ రాసు మోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

విశాలాంధ్రయందు 21 కేంద్రములలో
ప్రజలు తండోపతండములుగ వచ్చి చూచుచున్నారు.
యువ వారి
టింగ్‌రంగ
దర్శకుడు : బి. ఎ. సుబ్బారావు

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 78 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 18-6-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

సోవియెట్ ఆక్రమిత తూర్పు జర్మనీలో ప్రజల ప్రతిఘటనోద్యమం

ఇనుము ఉక్కు పరిశ్రమ

ప్రపంచబ్యాంక్ సాయం

జార్జి వుడ్స్ హామీ

న్యూఢిల్లీ, జూన్ 16: "మనకు ఇనుము ఉక్కు పరిశ్రమల అభివృద్ధి విస్తరణలకు భారత ప్రభుత్వం తీయగలచేసే పథకాలు ఉత్పత్తి వ్యయాన్ని విచారించినను ఆర్థికదృష్ట్యా విచారించినను సుష్ఠుగా ఉన్నట్లయితే ఇట్టి విస్తరణకు సహాయం చేయ ప్రపంచ బ్యాంకు సిద్ధంగా వున్నది." అని భారతీ ఇనుము, ఉక్కు పరిశ్రమల పరిస్థితిని పరిశీలించడానికి వచ్చిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి వర్గనాయకుడు జార్జి వుడ్స్ నేడు ఇక్కడ ప్రకటించారు. భారతదేశమునందలి ఈ పరిశ్రమ స్థితిగతుల పరిశీలనకు ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు తమ్మని యోగించారని వుడ్స్ చెప్పుతూ పారిశ్రామికాభివృద్ధి ముఖ్యంగా ఇనుము, ఉక్కు పరిశ్రమలపై ఆధారపడి వుండడంవల్ల ఈ పరిశ్రమను విస్తరించడం అత్యవసరమన్నారు.

28 కోట్ల రూపాయిల ఖర్చుతో ఒక మూస ఇనుము కర్మాగారాన్ని నిర్మించడానికి, 80 కోట్ల రూపాయలఖర్చుతో ఒక కొత్త ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికి, 29 కోట్ల రూపాయిల ఖర్చుతో తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీని బెంగాల్ స్టీల్ కార్పొరేషన్ను విస్తరించడానికి భారతదేశం సంకల్పిస్తున్నది. ప్రపంచబ్యాంకు ప్రతినిధివర్గం శనివారంనాడు ఢిల్లీవచ్చింది. ఈ రాయబారవర్గ అధ్యక్షుడు బోస్టన్ [illegible] అధ్యక్షుడు అమెరికాలో యితర ద్రవ్య పెట్టుబడిపెట్టిన కంపెనీ మరొకటిలేదు. ఈ ప్రతినిధివర్గంలో ఇంకా ముగ్గురు సభ్యులువున్నారు.

అణుశక్తితో నడిచే 'నాటిలస్' నిర్మాణం

వాషింగ్టన్, జూన్ 15: అమెరికాలో పరమాణుశక్తితో నడిచే మొదటి జలాంతర్గామి 'నాటిలస్' నిర్మాణం ప్రారంభమైనది. ఇది ప్రపంచంలోకల్లా మొదటి జెట్ విమానవాహక జలాంతర్గామి కూడా అని యిక్కడి అభిజ్ఞవర్గాలవారివల్ల తెలుస్తున్నది.

అశాంతిని అణచి వేయడంలో రష్యన్ సహాయానికై అధికార్ల అభ్యర్థన

సైన్య నిర్మాణ ప్రయత్నాలపట్ల అసంతృప్తి:

హైద్రాబాద్ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తి

హైదరాబాదు, జూన్ 19: హైదరాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్. ఎస్. నాయక్ నేడు తుదిపనిని విరమించుకున్నారు. నేటితో మూడు సంవత్సరాలు పనిచేయగలననిపిస్తున్న పదిమినిటంతం అయింది.

ఈయన అనంతరం హైద్రాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ శ్రీపతిరావు పాలీనీకర్ నియమితులైనారు. అయన రేపు ఈ పదవిని స్వీకరిస్తారు.

హైద్రాబాద్ సోషలిస్టుల ఆహార సత్యాగ్రహం

హైద్రాబాదు, జూన్ 16: సోషలిస్టుపార్టీ ఆహార సత్యాగ్రహ కార్యాచరణ సంఘంవారు రేపు సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి నిశ్చయించుకున్నారు.

ప్రభుత్వం ఆహార ధాన్యాలమీద కంట్రోలును తొలగించ దలచుకోవందుకున్నూ, గోధుమధరలు తగ్గించవందుకున్నూ ఈ సత్యాగ్రహం వీరు చేస్తున్నారు.

అమెరికన్ ఆరువు కాలు నౌకల వాపసు

రష్యా సమ్మతి

వాషింగ్టన్, జూను 16: గత యుద్ధములో అరువు కాలు ఒప్పందంకింద అమెరికా ఇచ్చిన 670 నౌకల్లో 156 నౌకలను తిరిగీ ఇచ్చివేయటానికి రష్యా నేడు అంగీకరించింది.

విరివిగా సోదాలు; అరెస్టులు

బెర్లిన్, జూన్ 17: జర్మనీలో సోవియట్ అధీనంలోవున్న ప్రాంతం అంతటా తూర్పు జర్మన్ కమ్యూనిస్టు అధికారుల పట్ల అసంతృప్తి ప్రబలి, ప్రజలు ఎదురుతిరుగుతున్నట్లున్నూ, ఈ తిరుగుబాటును అణచడానికి సోవియట్ సైన్యాల సహాయాన్ని తూర్పుజర్మన్ అధికారులు కోరినట్లున్నూ వార్తలు వస్తున్నాయి.

బెర్లిన్ సరిహద్దులను మూయడం విషయమై తూర్పు జర్మనీ ఎత్తులు, తూర్పు జర్మనీలో పెద్ద ఎత్తున సైన్యాన్ని నిర్వహించడానికి జరుగుతున్న ప్రయత్నాలు, ఇవి అన్నీ ప్రజలలో తీవ్ర ప్రతిఘటన భావాన్ని రెచ్చగొట్టినట్లు పశ్చిమ బెర్లిన్ ఉద్యోగులు చెబుతున్నారు.

తూర్పు జర్మనీలో ఇప్పుడు పోలీసులు అప్రమత్తులై బెర్లిన్‌కు వచ్చేపోయేవారిని అందరిని పరీక్షచేస్తున్నారు. ప్రభుత్వం అనుమతి పత్రాలు లేకుండా తూర్పు బెర్లిన్‌లో ప్రవేశించే వారినందరిని అరెస్టుచేస్తున్నారు. లేబా బెదిరిస్తున్నారు.

విరివిగాయంత్రసామగ్రి దిగుమతికి అవకాశం

కేంద్ర ప్రభుత్వ సూచన విధాన ఫలితం: అధికార వర్గాల భావన

న్యూఢిల్లీ, జూన్ 16: యంత్రసామగ్రి భారీ ఎలెక్ట్రికల్ సామగ్రి యిదివరకు యెంత ధారాళంగా వస్తూవుండెనో కొత్త దిగుమతి విధానంలో గూడా అంత ధారాళంగానే, దిగుమతి అవుతవని నేడు యిక్కడి అధికార వర్గాలవారు అన్నారు. 1952 సం॥ జనవరి జూన్ కాలంలో పర్లింగ్ ప్రాంతాలు, డాలరు ప్రాంతాలు రెంటి నుండి 100 కి 100 వంతుల కోటాలూ యిప్పుడు స్టర్లింగు ప్రాంతము నుండి 75 వంతులు, డాలరు ప్రాంతము నుండి 50 వంతులు దిగుమతి అవుతవి. కోటా తగ్గినంత మాత్రమున దిగుమతి అయ్యే సరుకు పరిమాణం తగ్గదు. కారణం మొదటిది, యంత్రపరికరాల ధరలు తగ్గుతున్నవి. రెండవది 1951-52 సం॥ము కోటా ననుసరించి ఇప్పుడు కోటాలు కోరుతారు. 1952 జనవరి-జూన్ లైసెన్సుల క్రింద గూడా సరుకులు దిగుమతి అవుతవి. ఈ లైసెన్సులు 18 మాసాలవరకు చెల్లుతవి. ముడిపదార్థాలు, కొంతివరకు వస్తువులు గూడా యిదివరకు దిగుమతి అయినంతగా ఇప్పుడు దిగుమతి అవుతవి. ప్రజలకు అంతముఖ్యముకాని వస్తువుల దిగుమతిలేదా దేశంలో తయారయ్యే వస్తువుల దిగుమతి తగ్గించబడింది. దేశంలోనికి సరుకులు ధారాళంగా రావటంవల్ల వచ్చే ఆరుమాసాల్లో కొరతే యేర్పడే అవకాశం లేదు. అని యీ వర్గాలవారు అన్నారు.

కోయంబత్తూరు ఉపఎన్నిక: కమ్యూనిస్టు ఓటమి

కాంగ్రెస్ అభ్యర్థి విజయం

కోయంబత్తూరు, జూన్ 16: కోయంబత్తూరు-నీలగిరి నియోజకవర్గం పార్లమెంటు స్థానానికి జరిగిన జైఎలెక్షనులో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎన్. ఎల్. లింగమ్ జయించారు. మొత్తం 1,57,000 వోట్లలో కాంగ్రెస్ అభ్యర్థికి 92,399 వోట్లు వచ్చినట్లు పార్టీ లెక్కలవల్ల తెలుస్తున్నది. కమ్యూనిస్టుఅభ్యర్థి కన్నా ఈయనకు 41,327 వోట్లు ఎక్కువ వచ్చినవి.

జోధపూరులో స్వతంత్రుని ఎన్నిక

జోధ్‌పూరు, జూన్ 16: జోధ్‌పూరు-జైసిఏమియిర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ అవంత్రోగొప్ప మెజారటీతో ఎన్నిక అయినారు. శ్రీ అవంత్రాకు 58,527 వోట్లు కాంగ్రెస్ అభ్యర్థికి 27,183 వోట్లు వచ్చాయి.

విజయవాడలో రేపర్ షాపులే చౌకదుకాణాలుగా మార్పు

కృష్ణా జిల్లా కలెక్టరుకు ప్రభుత్వ ఉత్తర్వు: రాజాజీకి కృష్ణా గోదావరిజిల్లా మిల్లర్ల విజ్ఞప్తి

మదరాసు, జూన్ 17: మంగళవారం ఉదయంనుంచీ విజయవాడలో రేపరుషాపులే చవకధర దుకాణాలుగా పనిచెయ్యాలని నిన్న సాయంత్రం మద్రాసు ప్రభుత్వంవారు కృష్ణాజిల్లా కలెక్టరుకు తంతిద్వారా ఉత్తర్వులు పంపించారు. విజయవాడలో మొన్నటితో రైస్ పూల్సు, రేషను కొట్లు రద్దయినందున, మిల్లుల యజమానులు కొనడానికి, అమ్మడానికి తమకు అధికారంలేదని తెలిపినందున విజయవాడ పౌరులు బియ్యంలేక నానాయాతన పడుతున్నారని ప్రభుత్వంవారికి అధికారికంగా నిన్న సాయంత్రం వార్త వచ్చిందట. అప్పటికు అధికారులు సమావేశమై మిలులుజిల్లాల్లో చవకధరదుకాణాలను ఏర్పాటు అదివరకు లేకపోయినా, కొత్తగా ఏర్పడిన చిక్కువల్ల అవసరమైనచోట మిలులుజిల్లాల పట్టణాల్లో దుకాణాలు ఏర్పాటు చెయ్యడానికి నిశ్చయించారు. ఆదివారము, సోమవారము విజయవాడ పురవాసులు బియ్యానికి కటకటపడుటమూ, దొంగ మార్కెటుదారులు శేరు ఒకటికి రూపాయి చొ॥న అమ్మినసంగతి ఆంధ్రపత్రికా పాఠకులకు విదితమే.

ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల మిల్లర్లుఇవాళ ఉదయం మద్రాసుముఖ్యమంత్రిని ఫోనద్వారా సంప్రదించి తమను స్వేచ్ఛా వ్యాపారం చెయ్యవివ్వవలసిందిగా ఒకవిజ్ఞప్తిని సమర్పించారు. గవర్నమెంటు ధాన్యంనిల్వలు పెట్టుకున్న ఏ ఫ్యాక్టరీ యజమానిగాని స్వేచ్ఛా వ్యాపారం చెయ్యరాదని ప్రస్తుత నిబంధనలు తెలుపుచున్నవి. మిల్లర్లు ముఖ్యమంత్రికి సమర్పించిన విజ్ఞప్తిలో పచ్చిబ్లుగా తాము బియ్యంవ్యాపారం చేస్తున్నామనీ, ప్రభుత్వంనుంచి లైసెన్సులు పొందిఉంటిమనీ, ఇతరు లందరివలెనే తమనూ బియ్యంవ్యాపారం చెయ్యనివ్వవలసిందిగా వారు కోరారు. ప్రభుత్వనిల్వలు జాగ్రత్తగానే కాపాడుతామనీ, ఎప్పుడుఅడిగితే అప్పుడు ప్రభుత్వస్వాధీనం చేస్తామనీ, ఈలోపల యథేచ్ఛగా వ్యాపారంచెయ్యనివ్వవలసిందనీ మిల్లు యజమానులు కోరారు. ముఖ్యమంత్రి ఈ విషయం ఆలోచిస్తామన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈసందర్భంలో ఉత్తర్వు జారీకాగలవట.

ప్రభుత్వానికి నివేదికలు

ప్రతి రెండు రోజులకు ప్రభుత్వానికి ఆహార ధాన్యాల ధరలగూర్చి నివేదికలు వచ్చుచున్నవనీ, ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పరిస్థితులను వెయ్యికళ్ళతో కనిపెడుతోందనీ ఆహారశాఖ ఉద్యోగి ఒకరు నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు. విజయవాడలో మటుకు ప్రభుత్వ ఉత్తర్వులో లోటు ఉన్నదని కొందరు ఆక్షేపించినా వర్తకులదురాశే ప్రజల దురవస్థకు కారణమైందన్నారు.

ప్రజలను మోసం చెయ్యమని వర్తకులచేత ప్రమాణంచేయించాలని కొందరు సూచిస్తున్నారు.

10 బస్తాల బియ్యం సప్లయి

విజయవాడ, జూన్ 17: విజయవాడలోగల అన్న రేషను అంగళ్లను ప్రజలకు బియ్యం సప్లయిచేసే నిమిత్తం యీ ఉదయంనుండి తిరిగి తెరువటానికి ప్రభుత్వంనుండి నిన్నరాత్రి ఉత్తరవు వచ్చింది. రాష్ట్రంలో జూన్ 15వ తేదీన రేషను ఎత్తివేయబడిన కారణమున ఆ తేదీనుండి రేషను అంగళ్లు మూసివేయబడ్డాయి. అయితే యీవాళ ఉదయం విజయవాడలో మొత్తంమీద గల 194 అంగళ్లకు 10 బస్తాల వంతున బియ్యం ప్రభుత్వ నిలవలనుండి సప్లయి చేయబడింది.

బియ్యం మిల్లులవారు తమ మిల్లులలో అడ్డెడు ధాన్యం మరపట్టటానికి అనుమతిస్తూ బియ్యం మాత్రం వారు అమ్మరాదనే నిషేధమును విధించబడియున్నది. ప్రభుత్వం లెక్కలో సేకరణ అయిన వరిధాన్యం నిలవలేనట్టి రెండు మిల్లులకుమాత్రం వారు ధాన్యం కొని, మరపెట్టి అమ్ముకోవచ్చని అనుమతి యివ్వబడినదని తెలుప బడుతోంది. అయితే ఆ మిల్లులో యింకా బియ్యం అమ్మకాలు ప్రారంభించలేదు. కాశీశ్వరరావు మార్కెటులో బియ్యం శేరు 10 అణాలు, యితర స్థలాల్లో 8 అణాల చొప్పున ధర యుంటున్నది.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

జులై 6న విజయవాడలో

మద్రాసు జూన్ 17: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జులై 6వ తేదీ ప్రాంతాల విజయవాడలో సమావేశ మౌతుందని తెలుస్తోంది. సమావేశంలో గుంటూరు జిల్లా కాంగ్రెసు ఆడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు కట్లూరి చంద్రమౌళిగారి రాజీనామా చర్చకు రాగలదు. శ్రీ చంద్రమౌళిగారు రాజీనామా నిచ్చుట విచారకరమనీ, ఈ విషయం కార్యవర్గం చర్చించగలదనీ, ఈ లోపల సభ్యుల చేర్పు కార్యం చంద్రమౌళిగారు జరిపించవలసిందిగా సంజీవిరెడ్డిగారు కోరినారని, చంద్రమౌళిగారు సభ్యులను చేర్పించే సంరంభంలో నిమగ్నమైనారనీ తెలుస్తోంది.

అమెరికాలో కొత్త భారత రాయబారి జి.ఎల్. మెహతా

భారత ప్రభుత్వ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 16: టారిఫ్ కమిషను అధ్యక్షుడున్నూ ప్లానింగ్ కమిషను సభ్యుడున్నూ అయిన శ్రీజి.ఎల్. మెహతాగారిని వాషింగ్టన్‌లో భారతరాయబారిగా నియమించినట్లు నేడు ఇక్కడ తెలిసింది. రాయబార్ల నియామకానికి సంబంధించిన తంతు పూర్తికాగానే అధికార ప్రకటన వెలువడుతుందని అనుకుంటున్నారు. మెహతాగారు శ్రీ బి. ఆర్. సేన్ స్థానాన్ని ఆక్రమిస్తారు.

భారత రాజకీయ జీవనంలో పాల్గొనడానికిన్నీ, పార్లమెంటు ఎన్నికకు నిలవడానికిన్నీ రాయబారి పదవిని విసర్జించిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ స్థానే శ్రీ బి. ఆర్. సేనును నియమించారని పాఠకులకు తెలిసే వున్నది. సేన్ భారతదేశం తిరిగివచ్చి విదేశాంగ శాఖలో చేరతారని తెలుస్తున్నది. ఈ ఉన్నతపదవికి శ్రీ మెహతాను ఎంచుకొన్నందుకు లాబీవర్గాలవారు సంతోషిస్తున్నారు. ప్లానింగ్ కమిషను ఏర్పడినప్పటినుండి మెహతాగారుదానిలో సభ్యుడు. కమిషను నివేదికలో పారిశ్రామిక విభాగానికి సంబంధించిన నివేదికను రచించినవారిలో మెహతా ముఖ్యుడు. ఈ కారణంచేత ఈ భారత దేశాభివృద్ధి పథకాన్నిగూర్చి ఆయన అమెరికన్లకు చక్కగా తెలియజెప్పగలుగుతారు. ఈ పథకం విషయమై అమెరికన్లు చాలా శ్రద్ధవహిస్తున్నారు. ఈ పదమునందలి రెండవ భాగాన్ని అమలుచేయడానికి విదేశీయ సహాయం ముఖ్యంగా అమెరికా సహాయం అవసరమవటంవల్ల మెహతాగారి నియామకము మన సమస్యలను, ఈ సమస్యల పరిష్కార మార్గమును అమెరికన్లు చక్కగా తెలుసుకోడానికి దోహదమిస్తుందని ఆశిస్తున్నారు.

పెప్సూ కాంగ్రెస్ వాదుల విభేదాలు

కాంగ్రెస్ అధ్యక్షుడు తీర్పు ఇవ్వనున్న సూచన

న్యూఢిల్లీ, జూన్ 16: కాంగ్రెస్ అధ్యక్షుడు పండిత నెహ్రూ పెప్సూ కాంగ్రెస్‌వాదుల తగాదాలో రేపు ఎవార్డు యిస్తారని తెలుస్తున్నది. పండిత నెహ్రూ ఒక ఆడ్‌హాక్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని నియమిస్తారని తెలుస్తున్నది. ఈ కమిటీకి మాజీ ముఖ్యమంత్రి కర్నల్ రఘువీర్ సింగ్ బహుశః అధ్యక్షుడుగా వుండవచ్చు. పెప్సూ కాంగ్రెసువారులలో ఉభయ కక్షలవారు రేపు కాంగ్రెసు అధ్యక్షుణ్ణి కలిసికొంటారు. ఆడ్‌హాక్ కాంగ్రెసు కమిటీలో యెవ్వరు న్నా పెప్సూను పంజాబులో కలిపివేయడానికి అది తీవ్రమైన కృషిచేస్తుంది. ఈ విధంగా సర్దార్ జ్ఞానసింగ్ రేర్వాలా యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంటు ప్రభుత్వాన్ని ఓడించ వీలవుతుందని కాంగ్రెసువారులు ఆశిస్తున్నారు. శాసనసభలో చేర్‌వాలా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న కమ్యూనిస్టులు పెప్సూను పంజాబులో లీనం చేయడానికి అనుకూలంగా ప్రకటనలు చేశారని పెప్సూ కాంగ్రెసునాయకులు అంటున్నారు. ఈ విధంగానే ఇంకా అనేకమంది పెప్సూను పంజాబులో లీనం చేయడానికి అనుకూలంగా వుంటారని కాంగ్రెసువారులు ఆశిస్తున్నారు.

తిరిగి ఎన్నికలు

పెప్సూ కాంగ్రెసు నాయకుని ప్రకటన

పాటియాలా, జూన్ 16: "పెప్సూలో కాంగ్రెసు త్వరలో మంత్రివర్గమైనా యేర్పడవలాలి. లేదా తిరిగి ఎన్నికలయినా జరిగాలి" అని పెప్సూ ఎమ్మెల్సీ కాంగ్రెసు పార్టీనాయకుడు డాక్టరు కృష్ణదత్ సింగు నేడు యిక్కడ ప్రకటించారు. ఒక హరిజన మహాసభలో ఉపన్యసిస్తూ సింగుగారు యిలా అన్నారు. పెప్సూలో కాంగ్రెసు మంత్రివర్గం యేర్పడనందానికి మొదట పండిత నెహ్రూ అంగీకరించలేదు. 8 మంది స్వతంత్రులు సహాయంతో కాంగ్రెసు మంత్రివర్గం యేర్పడనందానికి ఫున్నదని మాకూ ఇచ్చివేయబడిన పండితుడు అంగీకరించారు. కాని ఆశీ పెట్టుకలు జరగాల్సిన సమయము వచ్చింది.

యూనివర్సిటీ విద్యా విధాన పునరుజ్జీవనం

ప్రత్యేక కమిటీ ఏర్పాటు: మౌలానా అజాద్ వివరణ

న్యూఢిల్లీ జూన్ 16: యూనివర్సిటీ విద్యావిధానంలో ప్రవేశించిన కొన్ని లోపాలను తొలగించి, అందులో ఉన్నతమైన ప్రమాణాలను ప్రవేశపెట్టి, దానిని పునరుజ్జీవింప జేసే నిమిత్తం యూనివర్సిటీ ఎడ్యుకేషన్ బోర్డునొకటి దానిని నెలకొల్పటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు విద్యామంత్రి మౌలానా అజాద్ నేడు పార్లమెంటులో విద్యాశాఖ గ్రాంట్లపై జరిగిన చర్చలో వెల్లడించారు.

(గ్రాంట్ల ఆమోదం, చర్చ విషయాలు కొన్ని నిన్న ప్రకటించబడ్డాయి.)

అజాద్ చర్చకు జవాబిస్తూ ఈ కింది అంశాలు తెలియ జేశారు.

టెక్నికల్ విద్య, వయోజన విద్య, సాంకేతిక విద్యలమీద మంచి పథకాలు సిద్ధంగా ఉన్నవి కాని, డబ్బు లేక పోవటంచేత అమలు జరపటం సాధ్యపడలేదు. నిమ్నజాతుల విద్యాభివృద్ధికి ఇంకా సదుపాయాలు చేయాలనే భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది. యూనివర్సిటీల అభివృద్ధికి యూనివర్సిటీల కమిషన్ చేసిన సూచనలను కొన్నిటిని ప్రభుత్వం అమలు జరిపించెను. అవి ఈ విధంగా వున్నవి.

(1) కేంద్ర విశ్వవిద్యాలయాలయిన ఢిల్లీ, కాశీ, అలీఘర్ యూనివర్సిటీల విషయమై కమిషన్ చేసిన సూచనలు అమలు జరుపబడ్డవి. విశ్వభారతి కేంద్ర విశ్వవిద్యాలయంగా మార్చబడ్డది.

(2) యూనివర్సిటీ విద్యావిధాన సంఘం (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ బోర్డు) నెలకొల్పటానికి ప్రభుత్వం ఒక బిల్లును తయారుచేసింది. దీనికి ప్రభుత్వంతో సంబంధం ఉండదు. స్వతంత్ర సంస్థగా వ్యవహరిస్తుంది. ఈ బిల్లును ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించాలని ఉద్దేశించామనికాని, వివిధరాష్ట్రాల, యూనివర్సిటీల అభిప్రాయాలను తీసుకోటం అవసరమని తోచింది.

(3) యూనివర్సిటీ గ్రాంట్ల సంఘాన్ని ఒక నెల రోజుల్లోనే ఏర్పాటుచేస్తున్నాము. అయితే ఇది కేంద్ర యూనివర్సిటీల వ్యవహారాలను మాత్రమే చూస్తుంది.

(4) కాశీ విద్యాపీఠం:-దీనికి సహాయం చేయాలని ప్రభుత్వం, అభిప్రాయ పడుతున్నది కాని, సహాయాన్ని స్వీకరించటం తన నియమాలకు విరుద్ధమని సహాయాన్ని నిరాకరిస్తున్నది. అయితే ప్రచురణశాఖకు సహాయాన్ని స్వీకరించటానికి ఇష్టపడగా సహాయం చేయబడ్డది.

యూనివర్సిటీ విద్యావిధాన సంఘంలో మూడోవంతు సభ్యులుగా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఉంటారు. మిగిలినవాళ్లు ప్రముఖ విద్యావేత్తలు.

తమ విమానాన్ని కూల్చినందుకు రష్యాకు స్వీడన్ అధిక్షేపణ

సోవియెట్ నౌకా విమానదళాల విన్యాసాలు

స్టాక్‌హోల్మ్, జూన్ 16: నేటి ఉదయం బాల్టిక్ సముద్రంమీద తన కస్టీ విమానాన్నొకదానిని రష్యన్ విమానాలు రెండు కూల్చివేసినందుకు స్వీడన్ రష్యాకు ఆక్షేపణ తెలిపింది. స్వీడన్ మంత్రి వర్గం అవాంతర సమావేశం జరిపి, ఈ ఆక్షేపణ పత్రాన్ని తయారుచేసి, సోవియట్ రాయబారికి అందజేశారు.

విమానంలో ఉన్న ఏడుగురు సిబ్బంది సముద్రంలో ఉండగా, ఒక జర్మన్ నౌక రక్షించింది. అందులో ఇద్దరికి తుపాకి గుళ్ళ దెబ్బలు తగిలినవి. కస్టీ విమానం జిక్రవాదంనుంచి కనిపించకుండా ఉన్న ఒక శిక్షణ విమానాన్ని వెంటుకుతుండగా ఈసంఘటన జరిగింది (వివరాలు నిన్న ప్రకటించబడ్డవి)

ఈసంఘటన లాట్వియాకు రాజధానీకాగా 300 మైళ్లువాయవ్యంగా జరిగింది. లాట్వియా తీరంనుంచి డాంజిగ్ వరకూ సోవియట్ బాల్టిక్ నౌకాదళం విమానాలతో సహా ప్రస్తుతం విన్యాసాలు జరుపుతున్నదని స్వీడిష్, డేనిష్ చేపలవాళ్లు చెపుతున్నారు.

గూఢచారి చర్యలకు నిరసన

స్వీడన్ ప్రభుత్వం తమ విమానాన్ని కూల్చినందుకు తీవ్ర నిరసనం లో గూఢచారి చర్యలను అరికట్టనందుకు కూడా రష్యాకు ఆక్షేపణ తెలిపింది. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు స్వీడన్‌లో జరుగుతున్నవి.

సోవియట్ రాయబారి కార్యాలయం దగ్గరనుంచి పలు వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారు. [illegible] స్వీడిష్ విదేశాంగ కార్యాలయంవారి సెలవుమీద వచ్చింది.

[illegible] రాజ్యాలకు రష్యా పంపిన కొత్త ప్రతినిధులకు జారీచేయబడ్డ వీసాలు రష్యాలు ఈ సూచన చేయగలవని తెలుస్తున్నది.

అగ్రరాజ్య ప్రధానుల సభకు చర్చిల్ తిరస్కృతి

పార్లమెంటులో ప్రశ్నకు బ్రిటిషు ప్రధాని జవాబు

లండన్, జూన్ 16: సోవియట్ యూనియన్‌తో సహా అన్ని అగ్రదేశాల ప్రధానులనూ ఆహ్వానించి సంప్రదింపుల ఏర్పాటు చేయడానికి తీర్మానం చేయవలసిందని కార్మిక సభ్యుడు హెచ్. హ్యూగ్ పార్లమెంటులో చేసిన సూచనను బ్రిటిష్ ప్రధాని చర్చిల్ నేడు నిరాకరించారు.

అటువంటి సమావేశానికి ప్రస్తుతం అవకాశం లేదనీ, పరిస్థితులు అనుకూలంగా మారితే అప్పుడు ఆలోచిస్తామనీ లోగడ చెప్పిన జవాబు నేడర్చల్ ఈడిహారించారు.

రాయబారుల సభకు అమెరికా ఆమోదం

వాషింగ్టన్, జూన్ 16: నాటోసు అగ్రరాజ్యాల రాయబారులు సమావేశమై కూర్చున్న, పశ్చిమ జర్మనీల ఎన్నికలకు అంతర్జాతీయ ప్రతిపత్తి కలిగించే సంఘాన్ని నెలకొల్పే అంశంమీద చర్చించాలని బ్రిటన్, ఫ్రాన్సులు చేసిన సూచనను అమెరికా ఆమోదించిందని నేడిక్కడ తెలియవచ్చింది.

[illegible] రాజ్యాలకు రష్యా పంపిన కొత్త ప్రతినిధులకు జారీచేయబడ్డ వీసాలు రష్యాలు ఈ సూచన చేయగలవని తెలుస్తున్నది.

నెహ్రూ విదేశాంగ విధానం: చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రశంస

న్యూఢిల్లీ, జూన్ 16: భారతదేశం అవలంబిస్తున్న స్వతంత్ర వైదేశిక విధానాన్ని చైనాప్రధాని చౌ-ఎన్-లై ప్రశంసించారు. ఇట్టి విధానాన్ని అవలంబిస్తున్నందుకు ప్రధాని భారత ప్రధాని నెహ్రూను శ్లాఘించారు.

శనివారంనాడు భారత రాయబారి సర్దార్ పణిక్కర్‌కు తాను చేసిన విందులో పండితనెహ్రూ ఆయనరాజ్యోన్నత విశ్వేశ్వర్యాలు కోరుతూ చైనా ప్రధాని ఇలా అన్నారు:—

"స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబిస్తున్నందుకు మనము పండిత నెహ్రూకు కృతజ్ఞతాబద్ధులమై వున్నాము. ఈ విధానంవల్ల చిరకాలమునుండి మిత్రులుగా వున్న చైనా భారతదేశాలు నూతన ప్రాతిపదికపై బలపడడానికి, అభివృద్ధి కావడానికి అవకాశం యేర్పడింది. నవచైనాలో భారతదేశం మొదటి రాయబారిగా సర్దార్ పణిక్కర్‌ను నియమించినందుకున్నూ చైనాకు సైజ్ఞానిక రాయబారాన్ని పంపినందుకున్నూ గూడా భారతప్రధానికి కృతజ్ఞత తెలుపదగి వున్నది.

చైనాపట్ల భారతదేశమిత్రభావాన్ని సర్దార్ పణిక్కర్ నైపుణ్యంతో, సమర్థతతో, విశాల దృష్టితో ప్రతిబింబింపజేసినందుకు మరొక బింగులో చైనా ప్రధాని సర్దార్ పణిక్కర్‌ను ప్రశంసించారు.

సర్దార్ పణిక్కర్ సమాధానం చెప్తూ "నేను ప్రశంసకు అర్హుణ్ణి కాను. నేను చేసింది పండితి నెహ్రూ విధానాన్ని అనుసరణలో పెట్టడంమాత్రమే. ఇట్టి మిత్రదేశాన్ని వదలిపెట్టివెళ్లాల్సి వచ్చినందుకు చింతిస్తున్నాను. ఉభయదేశాల మిత్రత్వము అభివృద్ధియగుగాక! చైనా-భారతదేశ మిత్రత్వము అనిశ్చిత శాంతికి ప్రపంచ శాంతికి పెట్టనిరోటగా వున్నదీ" అని అన్నారు.

ఢిల్లీలో కొత్త బ్రిటిష్ హైకమిషనర్

న్యూఢిల్లీ, జూన్ 16: ఢిల్లీలో కొత్త బ్రిటిష్ హైకమిషనర్‌గా సర్ అలెగ్జాండర్ క్లుటర్‌జక్ నియమింపబడ్డారు. ఈయన ఆస్ట్రేలియా హైకమిషనరుగా వెళ్లవలసింది కాని, ఇంతలో ఈ నియామకం జరిగింది. (స్వ. వి.)

ఈ నెలాఖరున జరిగే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపై చర్చ

మదరాసు, జూన్ 17: కాంగ్రెస్ వర్కింగుకమిటీ యీ నెల 29వ తేదీ సమావేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల విభజన ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యగూర్చి తప్పక జరిగిస్తుంది. ప్రధాని పండిత నెహ్రూగారు యీ సమస్యనుగూర్చి చాలా అక్కరవహించియున్నారు. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం ఒకటి రెండు రోజుల్లోగా సిద్ధిస్తే ఆశ్చర్యమే మీ ఉండదు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలోనే ఆంధ్రరాష్ట్రం సిద్ధించినదనే ప్రతిష్ఠలభించవచ్చు" అని కాంగ్రెస్ అగ్రనాయకుడొకడు ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పారు. ఈ విషయంలో మదరాసు ముఖ్యమంత్రి పండిత నెహ్రూకు ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవని తెలుస్తోంది.

మేయరు చిత్తూరు పర్యటన

మదరాసు, జూన్ 17: రాయలసీమ దుర్భిక్ష సహాయ్యమంత్రి పదిమూడే నిమిత్తం మదరాసు మేయరు పి. హెచ్. సుబ్బరత్నంగారు రేపు చిత్తూరు వెళ్ళి తిరిగివస్తారు.

తిరిగి ఎన్నికలు

పెప్సూ కాంగ్రెసు నాయకుని ప్రకటన

పాటియాలా, జూన్ 16: "పెప్సూలో కాంగ్రెసు త్వరలో మంత్రివర్గమైనా యేర్పడవలాలి. లేదా తిరిగి ఎన్నికలయినా జరిగాలి" అని పెప్సూ ఎమ్మెల్సీ కాంగ్రెసు పార్టీనాయకుడు డాక్టరు కృష్ణదత్ సింగు నేడు యిక్కడ ప్రకటించారు. ఒక హరిజన మహాసభలో ఉపన్యసిస్తూ సింగుగారు యి

గంటల పంచాంగం

నందన సంవత్సర జ్యేష్ఠ బ॥ ఏకాదశి 1952 సం॥ జూన్ 18 బుధవారం

బ॥ ఏకాదశి ప11-1అశ్వి ఉ6-8వర్జ్యం సా 4-80 ల 6-9 కు.

బ॥ ద్వాదశి జూన్ 19 గురువారం

గు॥ ద్వాదశి ప11-12ఘర ఉ7-28 వర్జ్యం రా 8-0 ల 9-41 కు.

ఆంధ్రపత్రిక

ఒడలెరుగని యొపరించిన పరవర
యప్రియము తన మనసుజున కగు దా
వాంతుల వలిపేయుటకునికి పరాయణము
పరమధర్మవదనుల కెల్లన్. (మహాభారతము)

నందన సం॥ జ్యేష్ఠ బ॥ ఏకాదశి

బుధవారం

కాశ్మీరు వ్యవహారం

కాశ్మీరు వ్యవహారం కాలం గడిచినకొద్దీ క్లిష్టమైపోతున్నది. మధ్యవర్తి డాక్టర్ గ్రాహం న్యూయార్కులో భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో సంప్రతింపులు జరుపుతూ వున్నారు. సంస్థానంలో ముఖ్య మంత్రి షేక్ అబ్దుల్లా కాశ్మీర్ భవితవ్యాన్ని, అన్యుల ప్రమేయం లేకుండా నిర్ణయించివేస్తున్నారు. నాలుగైదు మాసాల క్రితం తమ సంస్థానం సర్వస్వతంత్ర రాజ్యమని ప్రకటించారు. ఇప్పుడు రాదరికానికి స్వస్తి చెప్తున్నామని హెచ్చరించారు. మరికొంత కాలం గడిచేసరికి కాశ్మీర్ వ్యవహారాల్లో కాశ్మీర్ ప్రజలు, ప్రభుత్వం తరపున వ్యవహరించే వారు భారత దేశానికి లేదని షేక్ అబ్దుల్లా స్పష్టం చేస్తారేమో! ఏనాటికైనా జనమత సేకరణ జరిగి సమైక్యత లేదా ఏర్పడాలీ అంటే కాశ్మీర్ ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా అనుసరిస్తున్న విధానాన్ని అనుసరించి తీరవలసే సాధ్యం. పాకిస్తాన్ ఆక్రమణలో వుండిపోయిన కాశ్మీర్ ప్రాంత ప్రజలుకూడా పాకిస్తాన్‌లో చేరడానికిగాక స్వతంత్ర కాశ్మీర్‌లో వుండేందుకే అంగీకరించాలి అంటే, షేక్ అబ్దుల్లా భారత-కాశ్మీర్ సంబంధాలను దాదాపు విచ్ఛిన్నంచేసి రెండు స్వతంత్రరాజ్యాలుగా ప్రత్యేక ఒడంబడికలను కుదుర్చుకొని నరి కొత్త సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలి. అది తప్పదు.

షేక్ అబ్దుల్లాకు ప్రధానం కాశ్మీర్ - భారతదేశ సంబంధాలు గాక కాశ్మీరు సంస్థాన సమైక్యతే. కాశ్మీరు ముఖ్యమంత్రి అవిధంగా భావిస్తున్నందుకు వారిని ఎవ్వరూ తప్పుపట్టడానికి లేదు. కాశ్మీరు ఆర్థికంగానూ, రాజకీయంగానూ భారతదేశంపై ఆధారపడి వుంటూ, భారత సమాఖ్యలో ఒక భాగంగానే వర్ధిల్లుతూ వున్నంతకాలం ఆజాద్ కాశ్మీర్‌లో పాకిస్తాన్ చేస్తున్న ప్రచారాన్ని షేక్ అబ్దుల్లా ప్రతిఘటించలేరు; ఖండించలేరు. కాశ్మీరు సర్వస్వతంత్ర రాజ్యాంగం అవతరించడానికి పాకిస్తాన్‌కు కూడా ఎలాంటి అభ్యంతరమూ వుండకపోవచ్చును. లోగడ మహారాజా హరిసింగ్ భారత, పాకిస్తాన్ ప్రభుత్వాలు రెంటితో నూయథాతథపు ఒడంబడికలు చేసుకున్నట్లే షేక్ అబ్దుల్లా ముందు కాశ్మీరు సంస్థానానికి స్వతంత్ర ప్రతిపత్తిని సంపాదించి తరువాత పరస్పర రక్షణ సహాయక ఒడంబడికలను పాకిస్తాన్, భారతదేశాలతో కుదుర్చుకొనవచ్చును.

జనవాక్యంద్వారా కాశ్మీరు ఐక్యతను సాధించడం దుర్లభం అనే అభిప్రాయం షేక్ అబ్దుల్లాకు కల్గివుండకపోతే, కాశ్మీరు విభజన సంస్థాన భవిష్యదభివృద్ధికి ప్రబల ప్రతిబంధకం అని షేక్ అబ్దుల్లా విశ్వసించియుండకపోతే క్రిందటి అయిదారు మాసాలుగా వారు ఈ క్రొత్తవిధానాన్ని అనుసరించి యుండేవారు కాదు. కాశ్మీరు భౌగోళికంగా అత్యంత ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించివుంది. స్వతంత్ర కాశ్మీరు అవతరణ ఫక్తూనిస్తాన్ ఉద్యమానికి అదనపు బలాన్నివ్వగలదు. సాధ్యమైతే సరిహద్దు రాష్ట్రంతో సహా ఈ ప్రాంతాన్ని ఒక రాజ్యంగా ఏర్పాటుచేయాలనే ఆలోచన నేటి కాశ్మీరు పాలకులకు వుండవచ్చును. కనుక షేక్ అబ్దుల్లా ప్రతిపాదించిన "సంస్థానాధిపతి" ఎన్నిక పద్ధతి రాదరికానికి మాత్రమే సంబంధించిందని భావించేందుకు వీలుగాదు.

రాజప్రముఖ్ పదవి వంశపారంపర్యా ఉండకపోవచ్చును. అయితే కాశ్మీరుయువరాజును రాజప్రముఖ్‌గా ఒక పర్యాయం అంగీకరించిన తరువాత ఆ పదవినుంచి ఆయన్ను తొలగించడం సాధ్యంగాదు. కాశ్మీరు భారత సమాఖ్యలో చేరి భారత రాజ్యాంగాన్ని అంగీకరించనంతవరకూ షేక్ అబ్దుల్లా ఈ రాదరిక సమస్యను తమ ఇష్టప్రకారం పరిష్కరింపవచ్చును. భారత దేశం నమ్మతిపైనే "సంస్థానాధిపతి" ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నిక కావాలని మొదటి అధిపతిగా యువరాజా కిరన్‌సింగ్‌నే ఎన్నుకోవాలని షేక్ అబ్దుల్లా చేసిన ప్రతిపాదన వలవల్ల కాశ్మీర్‌కుగల లాభనష్టాలు ఏమైనప్పటికిన్నీ భారత ప్రభుత్వం అనేక ఇతర సమస్యలను ఎదుర్కోవలసి వుంటుంది ఇక ప్రతి సంస్థానప్రభుత్వమూ ఇలాంటి సంస్కరణలనే వాంఛింపవచ్చును. 'బి' తరగతి రాష్ట్రాల విషయంలో ఈ మార్పు వచ్చినప్పుడు 'ఎ' తరగతి రాష్ట్రాల విషయంలోనూ ఇదే మార్పు జరగాలనే ఆందోళన ప్రారంభం కావడం సహజం.

అప్పుడే దైజాను తొలగించాలనే ఆందోళన ప్రారంభమైంది. పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంటువారు సంస్థాన శాసనసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదింపదలచి యున్నారు. కాంగ్రెసు పార్టీవారు ప్రజా విశ్వాసాన్ని కోల్పోకుండా ఈ తీర్మానాన్ని ప్రతిఘటించలేరు. షేక్ అబ్దుల్లా కృషిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ హర్షించడంవల్ల హైద్రాబాద్ కాంగ్రెసు కూడా రాజప్రముఖ్ పదవికి స్వస్తి చెప్పడానికి నిర్ణయించుకున్నట్లు స్పష్టమౌతున్నది. కాశ్మీర్ వ్యవహారంపై ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న చర్చలు కేవలం ఆ సంస్థానానికి మాత్రమే సంబంధించినవికావు. కాశ్మీరు విషయంలో కేంద్రప్రభుత్వం చేసే నిర్ణయంపైనే హైద్రాబాద్ సంస్థాన భవిష్యత్తు, ఇతర సంస్థానాల రాజప్రముఖుల భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. షేక్ అబ్దుల్లా ప్రతిపాదనను అంగీకరిస్తే హైదరాబాద్, తరగతి రాష్ట్రాల విషయంలో ఈ మార్పు వచ్చినప్పుడు "ఎ" తరగతి రాష్ట్రాల విషయంలోనూ ఇదే మార్పు జరగాలనే ఆందోళన ప్రారంభం కావడం సహజం.

అప్పుడే దైజాను తొలగించాలనే ఆందోళన ప్రారంభమైంది. పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంటువారు సంస్థాన శాసనసభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదింపదలచి యున్నారు. కాంగ్రెసు పార్టీవారు ప్రజా విశ్వాసాన్ని కోల్పోకుండా ఈ తీర్మానాన్ని ప్రతిఘటించలేరు. షేక్ అబ్దుల్లా కృషిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ హర్షించడంవల్ల హైద్రాబాద్ కాంగ్రెసు కూడా రాజప్రముఖ్ పదవికి స్వస్తి చెప్పడానికి నిర్ణయించుకున్నట్లు స్పష్టమౌతున్నది. కాశ్మీర్ వ్యవహారంపై ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న చర్చలు కేవలం ఆ సంస్థానానికి మాత్రమే సంబంధించినవికావు. కాశ్మీరు విషయంలో కేంద్రప్రభుత్వం చేసే నిర్ణయంపైనే హైద్రాబాద్ సంస్థాన భవిష్యత్తు, ఇతర సంస్థానాల రాజప్రముఖుల భవిష్యత్తు ఆధారపడి వుంటుంది. షేక్ అబ్దుల్లా ప్రతిపాదనను అంగీకరిస్తే హైదరాబాద్,

దక్షిణ కొరియాలో ప్రజాస్వామ్య స్థాపనకు రీ ప్రతిఘటన

చర్య తీసుకునేందుకు చర్చిల్ విముఖత

లండన్, జూన్ 16: "దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ అక్కడ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పరచాలన్న సమితి ఆశయాన్ని అడ్డగిస్తున్నాడు. తనను సమితి అడ్డగిస్తే ఏ మయినా చేస్తానని దబాయిస్తున్నాడు. ఆ దబాయింపు బందారం ఏమిటో మనం అంతు కనుక్కోవాలి" అని బ్రిటిష్ కార్మిక సభ్యుడు పూడ్లీ పయూట్ నేడు పార్లమెంటులో చేసిన సూచనకు బ్రిటిష్ ప్రధాని చర్చిల్ స్పష్టమయిన జవాబును ఇవ్వలేదు.

"దక్షిణ కొరియా పరిస్థితులను చక్కబెట్టే నిమిత్తం బ్రిటన్ ముందడుగు వేయాలి. ఈ ప్రభుత్వ నిర్బంధంలో ఉన్న వారిని విడుదల చేయించి, దాక్కున్నవారు బయటికివచ్చే అవకాశం కలిగించి, పార్లమెంటు స్వేచ్ఛగా పనిచేసేట్లు చేయాలి. కొత్త పార్లమెంటుకు ఎన్నికలుజరిగే సమయంలో రీ అధికారంలో లేకుండా చేయాలి" అని పయూట్ సూచించారు.

అక్కడి పరిస్థితులమీద పూర్తి వివరాలు వచ్చిన తరువాత చూసుకుందామని చర్చిల్ అన్నారు.

రీతో అలెగ్జాండర్ చర్చ

పూసాన్, జూన్ 16: బ్రిటిష్ రక్షణమంత్రి లార్డ్ అలెగ్జాండర్ నేడు దక్షిణ కొరియా అధ్యక్షునితో సంప్రదింపులు జరిపారు.

వారంరోజులనుంచీ పార్లమెంటు సమావేశాన్ని బహిష్కరిస్తున్న దీవర్గం సభ్యులు నేడు తిరిగి సమావేశానికి హాజరైనారు.

పూసాన్ సమీపంలో ఉన్న మిత్రరాజ్య సేనల ఆయుధ గిడ్డంగులు తగలబడడంవల్ల పరిసర గ్రామాల ప్రజలు 30 వేల మంది తమ ఇళ్ళవాకిళ్ళను వదిలి పారిపోయినారు. ఈ గిడ్డంగులు కొరియాలోని పెద్ద ఆయుధ గిడ్డంగుల్లో కొన్ని. దీనివల్ల ఒక అమెరికన్ సైనికుడుమరణించటం, ఇద్దరు కనిపించకపోవటం, 28 మందికి గాయాలు తగలటం జరిగింది.

కొరియాలో క్రిమి బాంబు ప్రయోగం

భద్రతామండలి సమావేశం కావాలని రష్యా ప్రతిపాదన

న్యూయార్క్, జూన్ 16: కొరియాలో క్రిమి బాంబులు ప్రయోగింపబడుతున్నవని తన చేసిన ఆరోపణలను చర్చించేనిమిత్తం భద్రతామండలి బుధవారం సమావేశంకావాలని రష్యా నేడు ప్రతిపాదించింది. ఈ సెలకు మండలి అధ్యక్షుతవహించిన సోవియట్ ప్రతినిధి యాకోబ్ మాలిక్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సమావేశం సమితిలో కొత్త సభ్యులను చేర్చుకునే అంశాన్నికూడా పరిశీలిస్తుందని మాలిక్ తెలియజేశారు.

ఈ అంశాలను కార్యక్రమంలో చేర్చటాన్ని పశ్చిమ రాజ్యాలు తీవ్రంగా ప్రతిఘటించబోతున్నవి. ఆయుధ నియంత్రణ సంఘంలో క్రిమి యుద్ధంపై చర్చ జరిపించాలని రష్యా ఎన్నోసార్లు ప్రయత్నించింది కాని విఫలమయిపోయింది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

సంస్కృత ప్రవేశ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 16: ఈ సంవత్సరం ఏప్రిల్‌లో విద్యాశాఖవారు నిర్వహించిన సంస్కృత ప్రవేశ పరీక్షకు కూర్చున్న విద్యార్థులలో యీ దిగువ రిజిస్టరు నెంబర్లవారు ఉత్తీర్ణులైనారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాచ్యభాషలను చదువుటకు అందులోను, విద్యాప్రవీణ, భాషాప్రవీణ పరీక్షలకు కూర్చిమే హాజరగుటకు వీరు అర్హులు.

విద్యా ప్రవీణ

సాహిత్య: 3 4 7 8 15 22 35 37 38 47 50 52 53 54 55 57 58 60 64 65 67 70 71 72 74 75.

వ్యాకరణ: 50 53.

భాషా ప్రవీణ

తెలుగు: 1 3 4 5 7 8 9 10 11 18 19 20 21 22 23 24 25 28 30 31 32 34 35 36 37 38 46 47 48 50 52 53 54 55 56 57 58 60 65 66 67 71 72 73 74 75 77.

హిందీ: 79 80.

ఇంటర్ పరీక్ష: ఇద్దరు అంధుల ఉత్తీర్ణత

సికింద్రాబాదు, జూన్ 16: ఇద్దరు అంధ విద్యార్థులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంటర్ పరీక్షకు కూర్చుని, అందులో ఉత్తీర్ణులయినారు.

ఇందులో ఒక విద్యార్థి నిజాం కాలేజీలో చదివాడు. అతని పేరు అబ్రహాంలింకన్. మరొకతను బాదర్ ఘాట్ కాలేజీవిద్యార్థి. పేరు సయ్యద్ హుసేన్.

సైనూరు, తిరువాన్కూర్ కొచిన్‌లకుకూడ కేంద్రప్రభుత్వంలో పద్ధతిని వర్తింప చేయవలసి వుంటుంది.

విల్లివాకంలో తెలుగు ఉన్నత పాఠశాల

ద్విభాషా ప్రాంతాలలో విద్యాసౌకర్యాల ఆవశ్యకత

మద్రాసు, జూన్ 17: "ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలలోనే జరగాలనేది నిర్వివాదాంశం. ఉన్నత పాఠశాలలలో కూడా ప్రాంతీయ భాషలలోనే విద్య బోధించాలి. అట్టి సౌకర్యాలు కల్పించవలసినబాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ముఖ్యంగా బహుభాషాప్రాంతాలలో అన్ని భాషల వారికి వారి మాతృభాషలలో విద్య బోధించడానికి ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పిస్తుంది" అని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖమంత్రి డాక్టర్ ఎమ్. వి. కృష్ణరావుగారు గత సాయంకాలం హామీ ఇచ్చారు. విల్లివాకంలో శ్రీ కనక దుర్గా తెలుగు హైస్కూల్ ప్రారంభోత్సవం చేస్తూ విద్యాశాఖ మంత్రి పైవిధంగా చెప్పారు. శ్రీమాన్ ఎమ్. కె. సుందరవరదాచారి గారు అధ్యక్షతవహించారు.

పాఠశాల నిర్వాహక సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. పి. రావుగారు స్వాగతమిస్తూ ఇలా చెప్పారు: "విల్లివాకం ప్రాంతంలోఉన్న తెలుగు బాలబాలికలకు తెలుగులో విద్యబోధించే ఉన్నత పాఠశాల ఏదీలేదు. ముఖ్యంగా బాలికలకు ప్రవేశం ఇచ్చే పాఠశాల లేనేలేదు. ఈ కొరత తీర్చడానికిగాను ఈ ఉన్నత పాఠశాల ప్రారంభింపబడినది. బాలికలకు గానుసంగీతం, కుట్టుపనివంటి శాఖలుకూడా ప్రవేశపెట్టబడినవి. ద్విభాషా ప్రాంతాలలో అన్ని భాషలవారికి మాతృభాషలో విద్యబోధించే సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం వూనుకోవాలి."

అధ్యక్షుడు శ్రీమాన్ సుందరవరదాచార్యులుగారు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు: "ఈనాడు ఉపాధ్యాయులస్థితి అత్యంత శోచనీయంగా ఉన్నది. ఈ సందర్భంలో మద్యపాన నిషేధం విషయంలో ప్రభుత్వం అవలంబించిన విధానం గమనింపతగినది. ఆదాయం పోయినా లెక్కచేయకుండా నైతిక బలంతో ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు పరిచినది. ప్రభుత్వ వ్యయంలో విద్యకే అత్యంత ప్రాధాన్యం ఉండాలి. ప్రభుత్వం ఈ విషయంలో కూడా ఖర్చుకు జంకకుండా ఉపాధ్యాయుల పరిస్థితిని చక్కపరచి, మనుగడకు సరిపోయేటంతటి వేతనం వారికి లభించేటట్లు చూడాలి. ఇది జరుగనంతవరకు దేశానికి ముక్తిలేదు.

ప్రాథమిక విద్యాలయాలలోకొన్ని మినహాయింపులు ఏకసేన్స్ అధిపత్యక్రిందను, మరికొన్ని ప్రయివేటు యాజమాన్యాల నిర్వహణ క్రిందను ఉన్నవి. ఉపాధ్యాయుల పరిస్థితి శోచనీయంగా ఉండడానికి ఇదికూడా ఒక కారణం. కొన్ని ప్రదేశాలలో ఉన్న పాఠశాలలలో తగినంతమంది విద్యార్థులు లేరు. అట్టి వాటిలో దగ్గరగా ఉన్న వాటిని కలిపి ఖర్చు తగ్గించడము, ప్రాథమిక విద్యాలయాలన్నిటిని తన అధికారం క్రిందకు తీసుకోవడము, ఉపాధ్యాయులకు జీవన భృతిలభించేటట్లు చూడడము ప్రభుత్వ కర్తవ్యము.

కార్యదర్శి శ్రీ ఎమ్. ఎమ్ ఆచార్యులుగారు నివేదిక సమర్పించారు. దానిలో ఇలా ఉన్నది:- "స్థానిక పాఠశాలల్లో తెలుగులో విద్యాబోధన నిలుపు చేయడంతో ఈ ప్రాంతంలోని తెలుగుబాలబాలికల విద్యాభ్యాసానికి ఆస్కారం లేకుండా పోయింది. అందువల్లనే ఈ పాఠశాల ప్రారంభించడం జరిగినది. 1947 లో ప్రాథమిక పాఠశాల స్థాపన జరిగినది. అది 1950 లో హయ్యర్ ఎలిమెంటరీ స్కూలుగాను, 1951 లో మిడిల్ స్కూల్‌గానుమార్చబడినది. ఈఏడాది ఉన్నత పాఠశాలగా మార్చబడినది. సెక్రటేరియట్ ఆంధ్ర సంఘం నాటకప్రదర్శనాలద్వారా 22,000 రూపాయలు, రమామాట్ గాంధి కుమారి తెలుగు నాట్య ప్రదర్శనాల ద్వారా 6,000 రూపాయలు విరాళమిచ్చి ఈ పాఠశాల అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారు."

అనంతరం తెలుగు హైస్కూలు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ ఎమ్. వి. కృష్ణరావుగారు ఇలా చెప్పారు:- ప్రాంతీయ భాషలలో విద్యబోధించే సౌకర్యాలు కల్పించడంలో ప్రజలే ముందంజ వేయాలి. దేశంలో అంతటా విద్యావ్యాపక సంఘాలు ఏర్పడి, ఈ విధంగా చాల పాఠశాలలు ప్రారంభించాలి. అట్టి ప్రయత్నాలకు ప్రభుత్వం కూడా యథోచితమైన సహాయం చేస్తుంది. విశ్వవిద్యాలయాల దశలో కూడా ప్రాంతీయ భాషలలోనే విద్య బోధించడానికి చాల కాలం పట్టుతుంది. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్న కారణంచేత ప్రభుత్వం చేయవలసినదంతా సత్వరమే చేయలేకపోతున్నది. 7 మొదలు 14 సంవత్సరాలవరకు ఉచిత నిర్బంధ విద్యాబోధన కొనసాగించే విధానం మరొక పదిసన్నెడు సంవత్సరాలలో అయినా అమలు పరచవలసి ఉన్నది. విద్యావంతులు, అర్హులైనవారు ముందంజ వేసి పాఠశాలలు నెలకొల్పడానికి పూనుకుంటే మంచిది.

"ప్రాథమిక కోపాధ్యాయుల పరిస్థితి అభివృద్ధిపరిచే విషయాన్ని ప్రభుత్వం ఏనాడూ పరిశీలిస్తూనే ఉన్నది. ఇతర మధ్యతరగతి ప్రభుత్వోద్యోగుల సమస్యతోపాటు ఉపాధ్యాయుల విషయంలోకూడా ప్రభుత్వం శ్రద్ధచూపుతున్నది."

హైస్కూలు సంగీతోపాధ్యాయులు

జామీనుపై జి. వెంకటరెడ్డిగారి విడుదల

హైకోర్టు ఉత్తరువు

మదరాసు, జూన్ 17: వనుకటి కొన్నిలులో యం. యల్. సి. గా నుండిన శ్రీ జి. వెంకటరెడ్డిగారిని యీ దినం మదరాసు హైకోర్టులో న్యాయమూర్తి సోమసుందరంగారు జామీను మీద విడుదలచేస్తూ ఉత్తరువు చేశారు. బెయిలు ఉత్తరువు అనుసరించి శ్రీ వెంకటరెడ్డి నెయ్యిమీపాయల స్వంతి లాంచీకత్తును రెండు అట్టి స్యూరిటిలను ధర్మవరం స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటుకు తృప్తికరమైన రీతిని యివ్వాలని, కేసు విచారణ రోజులలో కోర్టుకు హాజరుకావలసినదిగా తెప్పించుకోవలసినదిగా ఆదేశించారు.

పిటిషనరుమీదను మరి 22 మంది మీదను కుట్ర, హత్యలకు సంబంధించిన అభియోగములకు గాను ధర్మవరం స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు కోర్టులో విచారణ జరుగుతోంది. పిటిషనరు అనంతపురములో న్యాయవాది. అతను ఆయన సోదరుల 2 వముద్దాయి 3 వ ముద్దాయిలు సమిష్టి కుటుంబీకులు. ధర్మవరంలో నామా లక్ష్మీనారాయణ అను ధనికుడైన వర్తకుడు యీపిటిషనరుతోను ఆయన సోదరులతోను విశేష మైత్రి కలిగియుండి వారి మధ్య చాలాడబ్బులావాదేవీలు కూడా జరుగుతూ వచ్చాయి. ఇటీవల జరిగిన ఎన్నికలలో శ్రీనామాలక్ష్మీనారాయణగారు శ్రీ వెంకటరెడ్డికి ప్రత్యర్థిగా నిలచిన అభ్యర్థిని బలపరచడంవల్ల వారలమధ్యస్పర్థలు ఏర్పడి ద్వేషం ప్రబలింది. శ్రీనామాలక్ష్మీనారాయణగారు తనకురావలసిన బాకీలను యివ్వవలసిందని శ్రీవెంకటరెడ్డిని ఆయన సోదరులను అడిగారు. అందుకు శ్రీ వెంకటరెడ్డి మొదలసవారు ఆయనపై ఆగ్రహించి కసిదీర్చు కోవలెననే ఉద్దేశ్యంతో కుట్రపన్ని 22-2-52 వ తేదీని నామా లక్ష్మీనారాయణ ఇంట్లోకిదూరి స్త్రీలను లక్ష్మీనారాయణను కొట్టి గాయపరచినారని ఆరోపింపబడినది. పిటిషనరు 7-3-52 వ తేదీని అరెస్టు చేయబడ్డాడు. అతను 29-3-52 వ తేదీని హైకోర్టులో బెయిలుదరఖాస్తు చేయగా శేషులోని ముఖ్యసాక్షుల విచారణ ముగిసినతరువాత పిటిషనుదారు తిరిగి వేరొకదరఖాస్తు పెట్టుకో వలసినదని ఉత్తరువుచెప్పగా న్యా॥ పి. ఎస్. రామస్వామిగారు అపుడు జమీను పిటిషన్ నిరాకరించారు. తత్ఫిమ్మట ముద్దాయిలుబయట జమీనుమీద వీడుదలకుఉన్నారని తన నిర్దోషియని తెలుపుతూ కొత్త దరఖాస్తును శ్రీ వెంకటరెడ్డి తరపున దాఖలుచేయబడింది. న్యా॥ సోమసుందరంగారు పైన తెల్పిన ప్రకారం శ్రీ వెంకటరెడ్డిగారిని జామీనుమీద విడుదలచేశారు.

పిటిషనరు తరపున శ్రీ పి. బాసిరెడ్డి, శ్రీ సి. కొండయ్యగారు అడ్వకేట్లు వాదించారు. ప్రాసిక్యూషను తరపున అసిస్టెంటు స్టేట్ ప్రాసిక్యూటరు వాదించారు.

రాజాజీతో సంజీవరెడ్డి గారి గోష్ఠి

మద్రాసు, జూన్ 17: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు రాయలసీమ సంచారానంతరం నిన్న సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారితో సంప్రదింపులకు శాంథోంలో వారి బసకు వెళ్లారు. ఆ సమయంలో సంజీవరెడ్డిగారు డాక్టరు పట్టాభి సీతారామయ్యగారిని దర్శించుటకు వెళ్లినారు. అనంతరం సంజీవరెడ్డిగారు రాజగోపాలాచారిగారితో నిన్న రాత్రి త్యాగరాయనగరంలో ఇష్టాగోష్ఠి సంప్రదింపులు జరిపారు. రెండు గంటలసేపు రాయలసీమలోని పరిస్థితులు, కంట్రోళ్లు, రాజకీయ పరిస్థితులను గూర్చి వారు సంప్రదించారని తెలుస్తోంది.

రాలు శ్రీ మతి తి. కృష్ణవేణి అమ్మగారి పాటకచేరితో ప్రారంభోత్సవం సమాప్తమైనది.

ఆంధ్రసంఘ స్వాగతం

అంతకు ముందు విద్యాశాఖామంత్రి డాక్టర్ కృష్ణరావుగారికి విల్లివాకం ఆంధ్రసంఘం స్వాగతంసమర్పించినది. స్వాగతపత్రానికి సమాధానంగా విద్యాశాఖమంత్రి ఇలా చెప్పారు: "ఆంధ్రులు బహుమత్యంతో ఉంటే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం లభిస్తుంది. ముఖ్యంగా సాంఘిక నైజానిక సంస్కృతీరంగాల్లోఅయినాఆంధ్రులు ఐకమత్యం పెంపొందించుకోవడం అవసరం. అంతే కాదు. ఇతరభాషలవారితో కూడా సన్నిహిత సంబంధాలు పెంపొందించుకోవాలి. ఈ రంగంలో నైరుధ్యానికి అవకాశమేమీ లేదు. ముఖ్యంగా బహుభాషా ప్రాంతాలలో ఉండే ఆంధ్రులు యితర ప్రాంతీయభాషలు కూడా నేర్చుకుని ఇతరులతో సాన్నిహిత్యం అలవర్చుకోవాలి."

ఆంధ్ర సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ కొమ్మరంటి దక్షిణామూర్తి శాస్త్రిగారు పద్యాలు పఠించారు.

ఆహారధాన్యాలపై అమ్మకంపన్ను సోదు

మంత్రి పట్టాభిరామారావుగారి ప్రకటన

బందరులో పౌరసన్మానం

మచిలీపట్నం, జూన్ 16: మద్రాసురాష్ట్రం గ్రామాభ్యుదయ శాఖామంత్రి యస్. బి. పి. పట్టాభిరామారావుగారు, యీ 18 వ తేదీ సాయంకాలం ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ ఆవరణలోని గోటరీక్ల బ్బులో ప్రసంగిస్తూ, ఆహారధాన్యాలపై అమ్మకంపన్ను మినహాయించడం జరగదని నిపుణుల సలహాప్రకారమే ప్రభుత్వం యీ నిర్ణయానికి వచ్చిందని చెప్పారు.

రాజ్యాంగ చట్ట నిబంధనలవిషయం ప్రస్తావిస్తూ, జీవితావసర వస్తువులపై యీ కమ్మరంపన్ను అమ్మకంపన్ను విధింపకూడదని మాత్రమే రాజ్యాంగ చట్టంలో పేర్కొనబడింది. కాబట్టి యీదివరకూ నుంచి ఆహారధాన్యాలపై అమ్మకంపన్ను ఉండడంచేత, ప్రభుత్వం ఆ పన్ను వసూలుచేయడానికి యే విధమైన ఆటంకం ఉండదని అన్నారు.

మనం పురోభివృద్ధి సాధించాలన్న, ప్రజలకు పిలైనంత ఎక్కువమేలు చేయాలన్నా ప్రభుత్వం యిస్తున్న ఆదాయాధారాలను వదులుకోజాలదని మంత్రిగారు చెప్పారు.

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ అసిస్టెంటు జనరల్ మేనేజరు ఎ. యల్. నరసింహంగారు మంత్రిగారికి స్వాగత మిచ్చారు. తేనెటవిందు అనంతరం, వి. కనకబాపయ్య చౌదరిగారి అధ్యక్షతన సభ జరిగింది. పి. ఎ. యస్. రాజుగారు అతిథులను, రోటరీక్లబ్బు సభ్యులను, మంత్రిగారికి ఎరుక పరచారు. మంత్రిగారు తమ కొసంగిన గౌరవానికి కృతజ్ఞత తెలిపారు.

పట్టాభి రామారావుగారు తమ ప్రసంగంలో, అమ్మకంపన్ను పుట్టుపూర్వోత్తరాలను, ఆయా వస్తువులపై యీ పన్ను విధానం ఎలా అమలు జరుగుచున్నదీ వివరించి ఆహారధాన్యాలపై అమ్మకంపన్ను మినహాయింపు లేల్లేదని, పైన పేర్కొన్న విధంగా చెప్పారు.

పి. వి. యస్. రాజుగారి వందనాలతో సభ ముగిసింది.

పురపాలక సంఘ సన్మానం

మంత్రి పట్టాభి రామారావుగారు జిల్లా కలెక్టరు కె. శ్రీనివాసన్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు యం. ఇ. రెడ్డి మున్నగువారితోకలసి, 12 వ తేదీ సాయంత్రం యిచటికి వచ్చారు. పట్టణ పత్రికా విలేఖరుల సంఘంతరపున కార్యదర్శి చి. నాగేశ్వరరావు మంత్రిగారిని కలుసుకొని మంత్రుల పర్యటన సందర్భంలో పత్రికా విలేఖరులకుజీపు కొరుసప్లయిలో గావుంటూ మధ్యకాలములో విసిల్ సప్లయిస్ శాఖ వత్తిడివల్ల రద్దు చరచబడినదని, తిరిగియేర్పాటు చేయించాలనికోరారు.

ఈసెల 1 వ తేదీ నుండి మూసివేయబడిన, ఆంధ్రజాతీయ కళాశాల టెక్నికల్ జాలజికల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు మంత్రిగారిని కలుసుకొని, ఇన్‌స్టిట్యూట్ మూసివేయ బడినందున తామెదుర్కోవలసి వచ్చిన యిబ్బందులను ఎరుక పర్చారు. స్థానిక పౌర సప్లయి సంఘం తరపున విన్నకోట వెంకటస్వామి నాయుడుగారు విజ్ఞాపన సమర్పించారు.

బందరు పురపాలక సంఘంవారు మంత్రిగారికి పౌరుల తరపున సన్మానమొసంగారు చైర్మన్ డా॥ పొతరాజు కోభినాథులపతి రావుగారు.

తెలుగులో సన్మానపత్రమును చదివారు. పట్టణ డ్రెయినేజీస్కీమును త్వరగా అమలు జరుపవలసిందిగానూ, వినోదపుపన్నుల పట్టణాభివృద్ధికిగాను పురపాలక సంఘమునకే దదల వలసిందిగానూ, రేవు అభివృద్ధికి శ్రద్ధతీసుకోవలసిందిగాను సన్మానపత్రములో కోరారు. ఆహారధాన్యాల కంట్రోళ్లరద్దుకు మద్రాసు ప్రభుత్వమును అభినందించారు.

పట్టాభిరామారావుగారు సన్మానమునకు కృతజ్ఞత తెలిపారు. ఇంకా బందరు ప్రాశస్త్యాన్ని ముచ్చటిస్తూ "ఆణిముత్యములవంటి డా॥ పట్టాభి శీతారామయ్య స్వర్ణీయ ముట్నూరి కృష్ణారావు, డా॥ కోకా అహోబలరావుగార్లవంటి మేటిపౌరులను తనలో యిముడ్చుకుని ఖ్యాతి గన్నదీ పట్టణమని" అని అన్నారు.

కాలానుగుణముగా అర్టు కాలేజిగా మారి సేవ చేస్తున్న ఆంధ్ర జాతీయ కళాశాల పేటికిని నాటి హూందాతనముతోనే కొటూరి వంకటేశ్వరరావుగారి సంపాదకీయమున వెలువడుతున్న కృష్ణాపత్రిక, రాముకోటేశ్వర్రావుగారి త్రివేణి యీ వూరికి ఎన్నలేని భూషణములు. ఒకప్పుడు పేరు ప్రఖ్యాతులుగన్న జీవలేఖైనా కాలగర్భాన చితికిపోయిన బందరువారు ఆంధ్రరాష్ట్రము అవతరించిన

పురపాలక సంఘ సమావేశము

ప్రజలు హాజరు కావచ్చా, లేదా?

గుంటూరు కౌన్సిల్ సమావేశంలో తర్జన భర్జన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూన్ 16: పురపాలక సంఘ సమావేశాలకు సభ్యులు కాని వారు హాజరు కావచ్చా కూడదా? అన్న విషయంపై మున్సి ఉపయోగానిక పురపాలక సంఘ సమావేశం తీవ్ర తర్జనభర్జన జరిగింది. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉందని, సభ్యులుకానివారంతా బయటకి పోవాలని ఆదేశిస్తు, బలవంతంగా బయటకు గెంటించడానికి తాత్కాలిక చైర్మన్ సలాంగారు పోలీసు సహాయం పిలిపించారు. కాని—పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు జోక్యం కల్పించుకోవడానికి నిరాకరించారు.

14 మంది సభ్యులు సంతకంచేసి వార్డుల విభజన సంబంధం చర్చించుటకు పురపాలక సంఘ సమావేశము జరుపవలసిందిగా కోరుతూ సంఘపు నోటీసు ఇలా తెలంగా తాత్కాలిక చైర్మన్ శ్రీ ఎం. సలాంగారు యీ సమావేశం ఏర్పాటు చేశారు. 26 మంది సభ్యులు హాజరయినారు. శ్రీ యం. ఎ. సలాంగారు సభకు అధ్యక్షత వహించారు. హాలు బయట ప్రజలసెకులు సమావేశమునకు హాజరగుటకువుత్సాహముతో వేచియున్నారు. చైర్మన్ ఆహ్వానముపై సర్కిల్ యిన్స్పెక్టరు తన సిబ్బందితో వచ్చి గేట్ల వద్ద బందోబస్తు చేయుటకు వచ్చారు. సమావేశకాలమునకు ముందే సభ్యులు కానివారుకూడ కొందరు హాలు లోపలకు వచ్చి కూర్చొన్నారు. చైర్మనుగారు సభ్యులుగాని వారందరిని హాలు వదలి పొమ్మని చెప్పారు. అందుపై వారిని వెళ్లిపొమ్మనుటకు కారణము తెలియజేయమని కొందరు సభ్యులు చైర్మన్ గారిని కోరారు. అంతట చైర్మనుగారు ఆ క్షణంలోజు అనగా 12వ తారీఖు సాయంకాలం 17 మంది సభ్యులు పురపాలక సంఘ భవనమున జరిపిన సభ అక్రమమనియు అందు చేసిన ఉపన్యాసములు అసభ్యములు, ప్రజాస్వీకమును వుద్రీక పరచునవిగా నున్నవనియు అందువలన శాంతికి భంగము వాటిల్లునని తాము భావించుచున్నామని మినిట్సు పుస్తకంలో తమ అర్థరుగా వ్రాశారు. కొందరు సభ్యులు యీ విషయమై ఓటింగు తీసుకోవలసినదని కోరగా అధ్యక్షులు నిరాకరించారు. అంతట సభ్యులుకాని వారినందరిని వెళ్లిపోవలసిందిగా కోరగా వారు నిరాకరించిన మీదట [illegible] యిన్స్పెక్టరుగారిని వారిని బయటకు పంపుటకు సహాయము కోరారు. సర్కిలు యిన్స్పెక్టరుగారు అంత వుద్రిక్త పరిస్థితులు తమకు కన్పించుటలేదనియు, శాంతికి భంగము వాటిల్లునని తమకు తోచుటలేదనియు, అందువల్ల సభ్యులు కానివారిని బయటికి పంపవలసిన అవసరము వుందని తమకు తోచుటలేదనియు, సమావేశములో శాంతికి భంగము వాటిల్లిన తామక్కడనే వుండి తమ కర్తవ్యమును నిర్వర్తించగలమని హామీయిచ్చి సభ్యులు కానివారిని బలవంతంగా బయటికి పంపించు విషయంలో తామేమీ జోక్యం కలిగించుకొనలేదు.

అంతట సమావేశ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సమావేశం చర్చించవలసిన విషయం వార్డుల విభజన పునఃపరిశీలన. ఇదివరలో పురపాలక సంఘమువారు వార్డులు విభజిస్తూ, ఒక తీర్మానం చేసియుండిరి. ఆ విభజన అన్యాయముగా యున్నదనియు, ఒక పద్ధతిపై విభజన జరిగియుండలేదనియు, కొన్నివార్డులలో మరీ తక్కువవోటర్లు, మరికొన్ని వార్డులలో మరీ యెక్కువవోటర్లు కలరనియు యిది అధర్మంకాబట్టి న్యాయదృష్ట్యా మరల విచారించి పురపాలక సంఘం వారికి సిఫార్సుజేయుటకు ఒక ఉపసంఘమును నియమించవలసిందిగా శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు సూచించారు. ఈ సూచనను శ్రీ పాత్తూరి వెంకటప్పయ్యగారు కూడ బలపరిచారు. అంతట యీ విషయం మరల విచారించి ఉపసంఘమును నియమించుట మొదలగు విషయముల నాలోచించుటకు పురపాలక సంఘ సమావేశము నువాయిదా వేశారు.

వార్డుల పునర్విభజన పరిశీలించుటకు పురపాలకసంఘ సమావేశము జరుపవలసిందిగా రిక్విజిషను నోటీసు పంపిన సభ్యులు 17 మంది 12 తారీఖు సాయంత్రం 6 గంటలకు పురపాలక సంఘ భవన ఆఫీసుహాలులో సమావేశమై శ్రీ ఆర్. ఎల్. నారాయణరావుగారి అధ్యక్షతన మీటింగు జరుపుకొన్నారు. సాధారణంగా సమావేశములు జరుగుహాలు ఈ సమావేశము జరుపుటకు ఛేర్మను అనుమతి నివ్వలేదనియు వారి ఆజ్ఞల ప్రకారం హాలు యిచ్చుటకు వీలులేదని నాయకులైన శ్రీ నరసింహారావుగారికి కమిషనరుగారు లిఖితపూర్వకంగా తెలియబరిచి ఈవిషయం తదితరసభ్యులకుకూడ తెలుపవలసిందిగా కోరారు. అందువల్ల హాలు తాళము వేసి కమిషనరు ఆఫీసు నుండి వెళ్లిపోయారు. వార్డుల సక్రమ పునర్విభజన విషయం కొంత విచారణ జరిపిన మీదట ఛేర్మనుగారు 13 వ తారీఖు సమావేశం ఏర్పాటు చేశారు. కాబట్టి ఆ సమావేశమునందు మిగత సభ్యులుకూడ హాజరగుదురు కాబట్టి ఆ సమావేశంలోనే విషయం యావత్తు చర్చించి సక్రమమైన తీర్మానం చేయవచ్చునని తలచి సమావేశం వాయిదా వేశారు. యీ సమావేశము జగుపుట అక్రమము, చట్టవిరుద్ధము అని ఛేర్మనుగారు నోటీసు జారీచేశారు. ఆ నోటీసులో అక్రమమైన ఈ సమావేశంలో గావింపబడిన తీర్మానములు వెల్లనేర వనికూడ పేర్కొనబడినది. ఛేర్మను గారు జారీ చేసిన నోటీసు అక్రమము నిరర్థకమైనది అని యీ సమావేశంలో సభ్యులు తీర్మానించారు. కమిషనరుగారు హాలు తాళము వేయుటకు హక్కు లేదనియు వారి నిర్యకు నిరసన తెలుపుచు, మీటింగుజరుపుకొనుటకు ఆఫీసు హాలైనను లభించునందులకు సంతోషము వెలిబుచ్చారు.

అమ్మకమునకు

పంపింగ్ సెట్లు (సెల్ఫ్ప్రైమింగ్, సెంట్రిఫ్యూగల్), 'శాక్స్' జర్మన్ పెట్రోలు/కిరసనాయిలు ఇంజన్లతో-పోర్టబుల్ లేక ఎలెక్ట్రిక్ మోటారుతో. ఆకర్షణీయమైన ధరలు. New India Corporation, Gool Mansion, Homji Street, Bombay-1.

విజయవాడ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుని రాజీనామా

విజయవాడ, జూన్ 16: ఇటీవలే యేర్పాటు చేయబడిన విజయవాడ పట్టణ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుపదవికి కె. భావనారాయణగారు యీవళ రాజీనామా యిచ్చారు.

ఆనారోగ్య కారణంవల్ల బాధ్యతాయుతమగు పదవిని నిర్వహించలేనని, భావనారాయణగారు పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీవారికి లేఖవ్రాశారు. (పి. టి. ఐ.)

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ సభ్యత్వమునకు శ్రీ బండి తిరుపతియ్యగారుకూడ రాజీనామా నిచ్చారు. (స్వ. వి.)

25-న అడ్‌హాక్ కమిటీ సమావేశం

పశ్చిమ కృష్ణాజిల్లా, కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ సమావేశము ఈనెల 25 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలోని పశ్చిమకృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరుగునని అధ్యక్షులు శ్రీ పేట బాపయ్యగారు తెలిపారు.

ఈ సమావేశంలో తాలూకా, పట్టణకాంగ్రెసు అడ్‌హాక్ కమిటీలను ఏర్పాటుచేయుట, నిర్మాణకవన్న కమిటీలు, కాంగ్రెసు కార్యక్రమములు అమలు జరుపుటకు తీసుకోవలసిన చర్యలు, సభ్యులను చేర్పించుట, నుండలను వానినిగూర్చి చర్చించుచున్నవి.

అడ్‌హాక్ కమిటీ సభ్యత్వమునకు శ్రీ బండి తిరుపతియ్యగారు రాజీనామా నిచ్చిన విషయమును గూర్చిగూడ చర్చ జరుగుతుందని తెలుస్తున్నది. (స్వ. వి.)

మద్రాసు అసెంబ్లీకి మరొక కమ్యూనిస్టు ఎన్నిక

కాకినాడ ఉపఎన్నికలో స్వతంత్రఅభ్యర్థి ఓటమి

కాకినాడ, జూన్ 16: మద్రాసు ఎసెంబ్లీ కాకినాడ నియోజకవర్గం రిజర్వుడుస్థానానికి మొన్న 14 వ తేదీన జరిగిన ఉపఎన్నికలో కమ్యూనిస్టుఅభ్యర్థి సాకా వంకట్రావుగారు గెలుపొందారు. పోలైన మొత్తం 48728 ఓట్లలో వంకట్రావుగారికి 34612 ఓట్లు వచ్చాయి.

కాంగ్రెసు బలపరచిన స్వతంత్ర అభ్యర్థి దానయ్యకు 11311, మోకా మీరయ్య (స్వతంత్ర) గారికి 822 రెడ్డికామయ్య (స్వతంత్ర) గారికి 983 ఓట్లు వచ్చాయి.

లోగడ ఎన్నికలలో, ఎసెంబ్లీ కాకినాడ రిజర్వుడుస్థానానికి, ప్రజాప్రతినిధిసభ స్థానానికి ఎన్నికైన అభ్యర్థి ఎసెంబ్లీస్థానం వదలుకొని ప్రజాప్రతినిధిసభ స్థానం ఉందుకోవడంవల్ల యీ ఉపఎన్నిక జరుపవలసి వచ్చింది.

మదరాసు విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

మదరాసు, జూన్ 17: గత మార్చి, ఏప్రిలులో జరిగిన మదరాసు విశ్వవిద్యాలయం బి. ఎ. 1 వ భాగం, 2 వ భాగం, 3 వ భాగం గ్రూపులు 1 బి 1 సి. 2 ప్రధానవిషయాలు, 3 ఎ 3 సి 4 ఎ 4 (బ) 4 డి 5, 6, 7, 8 (బ) బి ఎస్ సి డిగ్రీ 1 వ భాగం హిందీ, 2 వ భాగం శాస్త్రీక, రసాయన, వృక్ష, భూగర్భ జంతుశాస్త్రములు గృహ నిర్వహణ శాస్త్రం, ఓ. యస్. సి. ఆనర్సు డిగ్రీ పరీక్షా (ప్రధానం) 2-వ భాగం సబ్సిడియరీ విషయాలు బి. యస్. సి ఆనర్సు 2-వ భాగం బ్రాంచి 6 భూగర్భ శాస్త్రం (ప్రధానం) ఎం. ఎ. డిగ్రీ పరీక్షా బ్రాంచి 6 భూగర్భశాస్త్రం, బ్రాంచి II ఉరుదు, బి. ఓ. యల్. ఆనర్సు 2 వ భాగం తమిళము, తెలుగు ఉరుదు, యం. యల్. సి. డిగ్రీపరీక్ష లెక్కలు, జంతుశాస్త్రం (మెరైన్) పరీక్షల ఫలితాలు ఈ నెల 19 వ తేదిని పత్రికలలోను ఆ రోజునే యూనివర్సిటీ భవనంలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రచురించబడును.

సయాం బియ్యం

మదరాసు, జూన్ 16: సయాంనుండి 7346 టన్నుల బియ్యంతో ఒకస్టీమరు కొచ్చి రేవుకు యీ నెల 13-వ తేదీ వచ్చింది. అందులో 3346 టన్నులు మదరాసుకు, 4000 టన్నులు తిరువాంకూరు కొచ్చినులకు కేటాయించబడింది.

జనన మరణాల రిజిస్ట్రేషన్ ఏర్పాటు

మదరాసు, జూన్ 15: జూన్ 15 నుండి ఆఫీసు వేళల్లో జరుగు డివిజనుల కొరకున తెలియ రిజిస్ట్రేషన్ కేంద్రములలో జననమరణములు నమోదు చేయవచ్చని కార్పొరేషన్ హెల్తు ఆఫీసరు ప్రకటించారు.

డివిజనులు 1, 2, 3: 87 మార్యనారాయణ చెట్టివీధి, రాయపురం 4. 5:-146తిరువళ్ళువర్ హైరోడ్ చాకలిపేట 6:-55 మాధవరం హైరోడ్; 7, 8, 9, 10:-244 మింట్ స్ట్రీటు; 11. 12, 13:-47 లింగిచెట్టివీధి 14, 15:-161 గోవిందప్ప నాయకన్ వీధి 16:-ఎస్. వి. ఎస్. ఆఫీసు 183 వాల్‌టాక్స్ రోడ్ 17:-రాట్లర్సు వీధి వేపేరి; 18, 19:-55 పులియాన్ సోలై హైరోడ్ 20:-23, పేపరు మిల్సు రోడ్ - సెంబియం 21:-127, కోన్నూరు హైరోడ్ అయినావరం 22 (ఎ).- 65 పూనమల్లి హైరోడ్ కీల్పాక్ 22 (బి), 32 బి:- 100 పూనమల్లి హైరోడ్ అమింజికరై. 23, 24, 25:- 6, గంగాధాత్వేశ్వరర్ కోయిల్ వీధి 26:- 66 మాడప్పన్ వీధి పార్కు టవున్ 27, 29, 30.- 3/61 అరుణాచల నాయకన్ వీధి, 31, 32:-34 పూసం గంగారెడ్డివీధి, 33, 34:-15 నూర్ వీరాస్వామి అయ్యర్ వీధి, 35 (ఎ) కార్పొరేషన్ డిస్పెంసరీ ఆర్కాటురోడ్ కోసంబక్కం. 36, 47 (ఎ) 8 శివజ్ఞానం రోడ్ త్యాగరాయనగర్, 37, 38, 39, 40 : 369 పైక్రాఫ్ట్సురోడ్, పుదుపాక్కం. 41, 42 : 25 పైక్రాఫ్ట్సురోడ్ ట్రిప్లికేన్. 43, 44 : 1 కచ్చేరిరోడ్ మైలాపూర్. 45, 50 (ఎ) : 63 కచ్చేరీ రోడ్ మైలాపూర్. 46 : 104 మాంటు రోడ్, తేనాంపేట. 47,48 : 2 జీమస్ రోడ్, సైదాపేట. 49 : 32/5 వేలచేరిరోడ్, గిండీ. 50 (బి) : 13 గ్రీన్‌వేస్ రోడ్,

ఎగుమతి దిగుమతి విలువల సూచీ సంఖ్యలు

మదరాసు, జూన్ 9: 1952 ఫిబ్రవరి మాసంలో విదేశ దిగుమతుల విలువల సూచీ సంఖ్య 423 అంటె 113 పాయింట్లు పెరిగింది. విదేశ ఎగుమతుల విలువల సూచీ సంఖ్య 378. అంటె 55 పాయింట్లు తగ్గింది. కోస్తా దిగుమతుల విలువల సూచీసంఖ్య 501 అంటె 52 పాయింట్లు పెరిగింది. కోస్తా ఎగుమతుల విలువల ఘూచీ సంఖ్య 518 అంటె 35 పాయింట్లు తగ్గింది. ఈ విలువలన్నీ ప్రకటితమైన విలువలు 1939 ఆగస్టు మాసాన్ని 100-కి ఆధారంగా తీసుకొని ఈ లెక్కలను లెక్కించటమైనది.

గత సంవత్సరపు ఇదే మాసంలో అంటె ఫిబ్రవరిలో విదేశ దిగుమతుల ఎగుమతుల, కోస్తా దిగుమతుల, ఎగుమతుల ప్రకటితి విలువల సూచీ సంఖ్యలు వరుసన 478, 423, 418, 682.

షెనాయ్‌నగర్‌లో కొత్త హయ్యర్ ఎలిమెంటరీస్కూలు

మద్రాసు, జూన్ 16: మద్రాసు అమింజికరై షెనాయ్‌నగర్ నంబరు 2 లక్ష్మీటాకీస్ రోడ్‌లో జూలై 2 వ తేదీన కొత్తగా ఒక హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు ప్రారంభింపబడుతుంది.

ఈ స్కూలులో తెలుగులోను తమిళంలోను కూడా విద్యాబోధన జరుగుతుందని మానేజరు శ్రీ గుంపర్తి నరసింహమూర్తిగారు తెలియపరుస్తున్నారు.

వరంగల్లుజిల్లాలో కోయవారి స్థితిపై కమ్యూనిస్టుల ఆరోపణ: అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఖండన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, జూన్ 16: హైదరాబాదు ముఖ్య మంత్రి శ్రీ బి. రామకృష్ణారావు నేడు రాష్ట్రశాసనసభలో పి. డి. ఎఫ్. పార్టీవారు వరంగల్లుజిల్లాలోని కోయజాతి పునరావాస కేంద్రాల్లో సమంజంగా సంభవించిన కొన్ని మరణాలను పార్టీ ప్రచారంకోసం అనుకూలంగా సంతరించుకోడానికి చూడడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ కేంద్రాల్లో కలరావల్ల కొంతమంది చనిపోయారు. అంతేగాని ప్రతిపక్షంవారి ఆరోపణలలో నిజమేమీ లేదు. సభలో కొంతమంది సభ్యులు ఈ పునరావాస కేంద్రాలలో పయ్యిమంది చనిపోయినట్లు వార్తలొచ్చాయి. ఇవి అన్నీ నిరాధారాలైన వార్తలని ముఖ్య మంత్రి సమాధానం చెప్పారు. ప్రతిపక్షంవారు తాము చెబుతున్నది నిజం అని ఇంకా భావిస్తున్న పక్షంలో, తనతోగూడా ఆ కేంద్రాలకు వచ్చి ఆ ఆరోపణలను రుజువు పరుచుకోవలసిందని ఆయన సవాలు చేసారు.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే ఈ కేంద్రాలను ప్రారంభించే రోజుల్లో దాదాపు ఒక 25 మంది కలరాతిగిలి చనిపోయారు. ఈ విషయాన్ని గూర్చి నేడు శాసనసభలో ప్రతిపక్షంవారు వేసిన ప్రశ్నలకు సమాధానంయిస్తూ సంఘసేవా మంత్రి శ్రీ శంకరదేవ్ సహజమైన కారణాల వల్ల నే వీరు మరణించారని, ప్రభుత్వం వీరికి వైద్యసౌకర్యాలను సమకూర్చిందని సమాధానం చెప్పారు.

అయితే ప్రభుత్వం ఒక పరిశీలన సంఘాన్ని నియమించి, ఈ విషయాన్ని ఎందుకు తేల్చరాదు? అని పి. డి. ఎఫ్. నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు, అట్టిసంఘాన్ని నియమించ వలసిన అవసరం కన్పించదుకాబట్టి అని సమాధానం ఇచ్చారు. ఇచ్చట యీ చావులు సమంజంగా సంభవించినవే గాని, ఇతరమైన ఎట్టికారణాల వల్లనూకాదని ప్రభుత్వం గ్రహించి వున్నది. ప్రతిపక్షం ఇట్టివిషయాలలో అభూతకల్పనలకు, కట్టుకథల ప్రచారాలకు దిగక, సంఘవిద్రోహులు బారినుండి, ఈ కోయజాతి ప్రజను సంరక్షించడం నిమిత్తం ప్రభుత్వం చేస్తున్నకృషికి దోహదం యివ్వడం యోగ్యమనికూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంలో వారికి సూచించారు.

ఉపాధి వేతనాలు

ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభవారు పి. డి. ఎఫ్. నాయకుడు శ్రీ దేశపాండే ప్రవేశపెట్టిన ఉపాధి వేతనాల అనధికార తీర్మానాన్ని గూర్చి మూడుగంటలపాటు చర్చించారు. శ్రీ దేశపాండే తన తీర్మానంలో కోరిన విషయాలు ఇవి: (1) కార్మికులందరికి ఉపాధి వేతనాలను నిర్ణయించాలి. (2) జీతంతో ఒక సెలవు సెలవు ఇవ్వాలి. (3) జీవితవ్యయాంతనూచి దామాషాను కరువుభత్యం ఇవ్వాలి. (4) వృద్ధాప్యభీమా, పెన్షను మొదలైన పారితోషికాలను ఏర్పాటు చేయాలి. (5) పనివాండ్రు యూనియన్‌లను విధిగా గుర్తించాలి. (6) అలవెన్సులు మొదలైనవాటి ద్వారా నిరుద్యోగసమస్యను ఎదుర్కొనడానికి తగు మార్గాలను ఏర్పాటు చేయాలి.

స్థానిక స్వపరిపాలనాశాఖామంత్రి శ్రీ అన్నాజీరావు మాట్లాడుతూ, ఈ తీర్మానంలోని కార్యక్రమ విభాగం రాజ్యాంగంలో కంకరెంటు జాబితా క్రిందకు వస్తున్నదిగాబట్టి, ఈ సభ ఈ విషయంలో పట్టి సిఫార్సులు చేయడంవినా వేరే చేయగల్గింది ఏమీ లేదని విశదం చేశారు. అయితే ఈ తీర్మానంమీద చర్చ ఇంకా ముగియలేదు. ఇంతలో సభ వాయిదాపడింది.

కొత్తరకం కాంక్రీట్ స్తంభాల పరీశీలన

ఇంజనీర్ల సంతృప్తి

మదరాసు, జూన్ 16: పాలార్ రోడు బ్రిడ్జికి గాను నిర్మింపబడిన ప్రీ స్ట్రెస్డు కాంక్రీట్ బారుదూలము భద్రముగా ఎంతబరువుకు తాళగలదనే సంగతి తెలుసుకోటానికి నిన్న చెంగల్పట్ సమీపంలో పాలార్ వంతెన నిర్మాణస్థలంవద్ద పరీక్ష జరుపబడింది. ఇట్టి టెస్టు జరగడం ప్రపంచంలోనే యిది రెండోమారు. ఈ పరిశోధనలను వీక్షించి ఫలితంలోగల విజ్ఞానాంశములను తెలుసుకోటానికి యీ రాష్ట్రంలోని అన్ని శాఖల ఇంజనీర్లేగాక యావద్భారతి దేశంనుండి అనేక ఇంజనీర్లు యింజనీరింగ్ విద్యార్థులు కూడా వచ్చారు.

మేగ్నెట్ బ్లేటన్ కనిపెట్టిన యీ ప్రీస్ట్రెస్డు కాంక్రీట్ పద్ధతికి రాయలసీమ కన్‌స్ట్రక్షన్సు లిమిటెడ్‌వారు ఇండియాలో ఏకైక లైసెన్సుదారులై యున్నారు. ఈ కంపెనీతరఫున వారి ఇంజనీరు యస్. ఆర్. కోల్సుగారు 90 అడుగుల పొడవుల ప్రీస్ట్రెస్డు కాంక్రీట్‌బారు దూలముమీద మొన్న నిన్న టెస్టులు జరిపారు.

ఈగొప్ప ప్రీస్ట్రెస్డు కాంక్రీట్ దూలం ఎంతబరువు వరకు సురక్షితముగా విరగకుండా నిలువగల్గుననే సంగతి గూర్చి పరీక్షు జరిగింది. 90 అడుగుల దూలానికి మధ్య నాలుగు స్థలాల్లో జాకులు కట్టి వాటికి గ్యాస్‌పంపు చేస్తూ ఆ గ్యాస్ ద్వారా దూలమును నొక్కింపచేసి పరిశోధన గావించారు.

ఉదయమున దూలాని కొద్దిగా ఎక్కువచేస్తూ 55.48 టన్నుల బరువు వేయగా దూలంలో అతి సూక్ష్మమైన పగులు కల్పించింది. ఆతిరువాత బరువును పెంచుతూ పోగా 76 టన్నులవరకు పగుళ్లు ప్రస్ఫుటంగా కన్పించాయి. అప్పటికి బరువును తీసివేసి దూలం యథాప్రకార స్థితికి వస్తుందాయని చూచారు. సూక్ష్మమైన పగులు మాసుకోపోయింది.

మధ్యాహ్నం భోజనానంతరంతిరిగి యిదే పద్ధతో బరువు దూలానికి బరువు ఎక్కువ చేస్తూ ఎంతబరువునకుదూలం విరిగిపోవునే పరీక్ష జరిగింది. 80 టన్నుల మొదలునుండి కొన్ని కొన్ని టన్నులగా బరువును ఎక్కువ చేస్తూ ఫలితం చూశారు. 155 టన్నుల బరువుకు పూర్తిగా దూలం విరిగిపోయి కూలిపోవక పోయినప్పటికి దానిలో ఏర్పడిన పగుళ్ళు ప్రస్ఫుటంగా పెద్దలైనయి.

ఇండియా ప్రభుత్వ కన్సల్టింగ్ ఇంజనీరు కే. పి. మత్రాని, మదరాసు హైవేస్ చీఫ్ ఇంజనీరు శ్రీ కే. కే. నంబియార్‌గార్లు ప్రీస్ట్రెస్డు కాంక్రీట్ దూలం ఎంత బరువు మోయగలదనే పరీక్షాఫలితంగూర్చి సంతృప్తివెల్లడిస్తూ భారతదేశం యీలాంటి టెస్టు జయప్రదముగా సాగించినందుకు రాయలసీమ కన్‌స్ట్రక్షన్సు కంపెనీవారిని ముఖ్యంగా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వేణుగోపాల్ గారిని కోట్సుగార్లు ప్రశంసించారు.

సబ్బుతయారీలో పిండి నిషేధం

మదరాసు, జూన్ 13: సబ్బుల తయారీలో పిండి పదార్థాల వినియోగమును నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆహారశాఖవారు దేశరక్షణ నిబంధనల ననుసరించి 1946 ఫిబ్రవరి 1 తేదీన జారీచేసిన వుత్తర్వు ఇంకా అమలులో వుందని మదరాసు ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఆ ఉత్తర్వు ప్రకారం సబ్బు తయారీలో క్రింద పేర్కొనబడిన ఆహారధాన్యాల్లో దేనిపిండిని ఎవరూ ఉపయోగించకూడదు:-

గోధుమ, గోధుమ పదార్థాలు (అత్తా, మైదా, రవ్వ, సజ్జ, పాట్టు వగైరాలు కలుపుకొని), వడ్లు, బియ్యం జొన్న, (మెయిజ్), జోవార్, బజ్రా, అపరాలు, బార్లీ, రాగి, రహర్, మసూర్, కొద్ర, కొంద్ర.

సబ్బు తయారుచేయు ఇతర ప్రాంతాల్లో తమ ఆజమాయిషీకి చెందిన ఏస్థలాలనైనా ప్రవేశించి, సోదా చేయడానికి, లేక అలా ప్రవేశించి, సోదాచేయించటాని కెవరికైనా అధికారమివ్వటానికి కింది ఉద్యోగులకు ప్రభుత్వం అధికారమిచ్చింది.

మద్రాసునగర రేషనింగు ఆఫీసరు, జిల్లా సప్లయి ఇఫీసర్లు, జిల్లా రేషనింగు ఆఫీసర్లు, సహాయ రేషనింగు ఆఫీసర్లు, ఫ్యాక్టరీల ప్రధాన ఇన్‌స్పెక్టరు, ఫ్యాక్టరీల ప్రాంతీయ ఇన్‌స్పెక్టర్లు, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు, సహాయ లేబర్ ఇన్‌స్పెక్టర్లు.

'హైదరాబాద్ సంస్థానాన్ని విడగొట్ట నిదే భాషారాష్ట్ర సమస్య తేలదు'

కాశేశ్వరావుగారి ప్రకటన: సంస్థాన శాసనసభ ఇందుకనుగుణంగా తీర్మానిస్తుందని ఆశాభావం

విజయవాడ, జూన్ 16: 'హైదరాబాద్ సంస్థానాన్ని మూడు ముక్కలుగా విడగొట్టి, పొరుగుభాషా ప్రాంతాలతో కలిపి విశాలాంధ్ర, సంయుక్త కర్నాటక, బృహన్మహారాష్ట్రములను ఏర్పాటుచేయనిదే భాషారాష్ట్రసమస్య సజావుగా పరిష్కారం కాదు" అని విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు పి. టి. ఐ. విలేఖరితో అన్నారు.

కాశ్మీర్ రాజప్రముఖుడు స్వస్తి చెప్పడానికి షేక్ అబ్దుల్లా అవలంబించిన చర్యను హర్షించారు. భారతప్రభుత్వం హైదరాబాద్ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా రాజప్రముఖుడైనానుబలవంతంగా అట్టిపెట్టిందని ఆరోపించారు కాశ్మీర్‌లోగాని, హైదరాబాద్‌లోగాని రాజప్రముఖులను తొలగించడానికి రాజ్యాంగచట్టం అద్దుపస్తేరాజ్యాంగచట్టాన్ని మార్చివేయాలని కాశేశ్వరరావుగారు సూచించారు. "కాశ్మీర్, హైదరాబాద్ రాజప్రముఖులు పోవాల్సిందే"నని స్పష్టపరచారు. ఆ యా రాష్ట్రాలలో నివసిస్తున్న ఆంధ్రులు, కన్నడులు, మహారాష్ట్రులు, ప్రజాభీష్టానికి పండిత నెహ్రూతల బగ్గేట్లు చేయడానికి కలసి కట్టుగా ఉద్యమం సాగించాలని చెబుతూ, హైదరాబాద్ సంస్థాన శాసనసభవారు, త్వరలోనే నైజాయునుగద్దెదింపిసంస్థానాన్నిమూడు భాషాప్రాంతాలుగాతీర్చి విశాలాంధ్ర, సంయుక్త కర్నాటక, బృహన్మహారాష్ట్రములను ఏర్పాటుచేయాల్సిందిగ తీర్మానిస్తారని కాశేశ్వరరావుగారు ఆశించారు.

'ప్రభుత్వ ఋణాల వసూలు వాయిదా

సూళ్లూరుపేట పల్నాడు తాలూకాగ్రామాల విషయమై నిర్ణయం

మదరాసు, జూన్ 16: కాలమానపరిస్థితుల వైపరీత్యంవల్ల దెబ్బతిన్న నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట తాలూకా గ్రామాలలోనూ, పల్నాడు తాలూకా గ్రామాలలో 7 గ్రామాల లోనూ రైతులవద్దనుండి, ప్రభుత్వానికి రావలసిన ఋణాలవసూళ్ళను 1362 ఫసలీకి వాయిదావేస్తు ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది. ఋణాలు పబ్సిడీస్కీము క్రింద రావలసిన ఋణాల వసూళ్ళను గూడా 1362 ఫసలీ శిస్తుల వసూలు కాలంనాటికి వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వం అధికార్లకు ఆదేశంపంపింది.

విద్యామంత్రి డాక్టర్ కృష్ణారావుగారు

మద్రాసు, జూన్ 15: రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖమంత్రి డాక్టర్ ఎమ్. వి. కృష్ణారావుగారు తమ నివాసం అడయార్‌లోని "బ్రాడీ కాపిల్" నుంచి అడయార్‌లోని "గ్రీన్ వేస్"కు మార్చుకున్నారు. ఆయన ఇంటి టెలిఫోన్ నంబరు 8896.

దేశంలో విదేశీయ పతాకాల ఉపయోగం

అంతర్జాతీయ ఆచారాలు: విదేశాంగశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 16: భారతప్రభుత్వవిదేశాంగ శాఖవారు విదేశీయ పతాకలను దేశంలో యెగురవేసే విషయమై నేటి సాయంకాలము ఒక ప్రకటన చేస్తూ ఇలా చెప్పుతున్నారు: భారత దేశంలో ఇతర దేశాల రాయబారులుగాను, కౌన్సిల్లుగాను వుండడానికి తగిన అధికారం పొందిన వారు మాత్రమే తమ దేశాల పతాకలను, అంతర్జాతీయ ఆచారాల ననుసరించి ఎగురవేయ అర్హులై ఉన్నారు. పతాకా ఒకొక్కనొక జాతిచిహ్నాము. ఎప్పుడు బట్టిన అప్పుడు దాన్ని ఎగురవేస్తే దానికి గౌరవం వుండదు. ప్రత్యేక సమయాల్లో, తమదేశ జాతీయోత్సవములవంటి సమయాల్లో ఆ దేశీస్థులు తమ పతాకను యెగురవేయడం సమంజసమే. ఇట్టి ఉత్సవసమయాల్లోగూడా అంతర్జాతీయ యాచారాన్ని పాటించాలి. ఈ అంతర్జాతీయ యాచారము ననుసరించి విదేశీయ పతాకతోబాటు భారతజాతీయ పతాకనుగూడ యెగురవేయవలసి వున్నది."

భారతి యూనియనులో విదేశీయ పతాకలను ఎగురవేసే విషయములో ప్రభుత్వంవారు నిశ్చితమైన ఉత్తరువులు చేయాలని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి కోరివుండెనని పాత్రికులకు జ్ఞాపకముండును. ఒక అపీలుకేసు విచారణ జరుగుతుండగా నక్షత్రము, కొడవలి, సుత్తెకల ఒక ఎఱ్ఱజెండా ప్రదర్శించబడినప్పుడు న్యాయమూర్తి ఈ భావాలను వెల్లడించారు.

నాగపూర్ మున్సిపల్ ఎన్నికలు

నాగపూర్, జూన్ 16: నేడు ప్రకటించబడ్డ నాగపూర్ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెసు మెజారిటీని గెలవలేకపోయింది. మొత్తం 44 స్థానాల్లో యునైటెడ్ సివిక్ ఫ్రంటుకు 18, కాంగ్రెసుకు 15, స్వతంత్రులకు 8, ఆదర్శనగర శాసనమండల్‌కి 3 స్థానాలు వచ్చినవి.

భాషారాష్ట్ర నిర్మాణం

నెలాఖరున కాంగ్రెస్ కార్యవర్గ సమాలోచన

బెంగుళూరు, జూన్ 16: జూన్ 29వ తేదీన కాంగ్రెసు కార్యవర్గం ఢిల్లీలో సమావేశమయినపుడు భాషారాష్ట్రసమస్యను చర్చిస్తుందని కర్ణాటక కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్పగారు నేడిక్కడి పెల్లడించారు.

ఈ చర్చలో ఈ సమస్య ఒక నిర్దిష్టమయిన స్వయాపానికి తృప్తికర పరిష్కారానికి దారితీయగలదను ఆశేను ఆయన ప్రకటించారు.

మదరాసు ధరలు

మదరాసు

"లక్స్ టాయ్‌లెట్ సబ్బు
చర్మ సౌందర్యమునకు శ్రేష్ఠమైనది"
అని ఎస్. వరలక్ష్మి చెప్పుచున్నది

LTS.-334-X34 Ta.

మీకు సైకిళ్ళు

బాయిదాల మీద, తోకు ధరలకు
క్రొత్త సైకిళ్లు కొనండి. పరిక్రొత్త సరుకు.

ఈ అపూర్వావకాశాన్ని వినియోగించుకొనండి, ఈ దగ్గు ధర అవకాశం తొర విడువ వద్దు. మొదటి వాయిదా 25%. మిగిలినది 5 నెల వరి వాయిదాలలో.

హీరో సైకిలు రు. 155-0-0. ఇంగ్లీషు సైకిలు రు. 185-0-0. ఫిలిప్సు రు. 230-0-0. హెర్క్యులిస్ రు. 240-0-0. బి. యస్. ఎ. రు 255-0-0. రాయల్ గ్రీన్ రు 365-0-0.

ఈ పరకులప్రకారం వెంటనే దెలివరీ తీసికొనండి. మీ పూర్తి అడ్రెసును మీ సమీపపు రైల్వే స్టేషనును వ్రాయండి. క్రొత్త సరుకులు, రనింగ్ పార్టు, ట్యూబులో అసలైన క్రొత్త భాగములు గ్యారంటీ ఇవ్వబడినవి. వెంటనే మీ ఆర్డరు పంపండి.

MIDLAND TRADING CO., LTD.
P·BOX·16605·CALCUTTA - 4

పరీక్ష చేయబడి ప్రశస్తమైనదిగ
ఋజువు పొందిన



తయారుచేయువారు:
ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్
విజయవాడ

రేడియో

జూన్ 19 గురువారం

విజయవాడ: ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 నుంచి 2-30 వరకు మద్రాసు (బి) వలె 4 నుంచి 4-30 వరకు చిత్రవాణి (రి).

సా॥ 5-30 బాలూరి అరుంధతి 5-50 పి. రమణయ్య-సారంగి 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము అదిగో భద్రాద్రి-భజన. విశేషాలేమిటి? కబుర్లు వ్యవసాయగోష్ఠి ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము గీతావళి-ఎస్. ఎల్. ఎస్. పంతులు 7-30 సంగీత శిక్షణ 7-45 బాలూరి అరుంధతి 8 శ్రీ వంకటేశ్వర నూహాత్మ్యము-నాటిక రచన-జంపన చంద్రశేఖరరావు నిర్వహణ-బందా కనకలింగేశ్వరరావు, బృందము 9 ఆంగ్లమున వా॥ 9-15 గీతావళి-ఎస్. ఎల్. ఎస్. పంతులు 9-30 ముగింపు.

మద్రాసు (ఎ): ఉ॥ 7 స్వాగతము 7-15 తమిళమున వార్తలు 7-30 ఎమ్. డి. పార్థసారథి 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 శాంతాబాయ్ మాధవరావు. 1 ఖమిళామండలి వదినపాట ఇంటిపెత్తనము వదినగారు పి. సత్యవతి వాద్యసంగీతముహారతి. 1-30 గీతమంజరి (రి). 1-40 హిందీలో వార్తలు. 1-50 గాన మంజరి (రి). 2-0 తమిళమున వార్తలు. 2-10 హిందీపాఠము (తమిళమున) 2-30 నుంచి 2-45 వరకు జి. ఎస్. బాలసుబ్రమణ్యం (రి). 4 మద్రాసు (బి) వలె. 4-30 నుంచి 5 వరకు పాశ్చాత్య సంగీతము (రి).

సా॥ 5-30 రెండవ క్రికెట్ టెస్టు పోటీ - రనింగ్ కామెంటరీ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము. వాణిజ్య వార్తలు (ఆంగ్లమున) 6-20 శారదా శంకర్ 7 క్లారినెట్ నిలయ విద్వాంసుడు. 7-15 తమిళమున వా॥ 7-30 కరిచీయ నిర్వాహం తమిళమున ప్రసంగము. 7-45 మద్రాసు (బి) వలె. 8-15 గీతమంజరి (రి). 8-30 రెండవ క్రికెట్ టెస్టుపోటీ రనింగ్ కామెంటరీ. 9-10 బిస్మిల్లా బృందం షహనాయ్ (రి). 9-15 'ఫిఫ్టీ ఇయర్స్ ఎట్ దిబార్' ప్రసంగము వి. వి. శ్రీనివాస అయ్యంగార్. 9-30 మద్రాసు (బి) వలె. 10 పాశ్చాత్య సంగీతము (రి). 10-15 రెండవ క్రికెట్ టెస్టు పోటీ రనింగ్ కామెంటరీ 11-15 ముగింపు.

మదరాసు (బి): ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 నుంచి 8-15 వరకు మద్రాసు (ఎ) వలె.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వలె 1-0 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వార్తలు 2-0 దిల్లుబా-నిలయవిద్వాంసుడు 2-10 హిందీపాఠము 2-30నుంచి 2-45 వరకు మద్రాసు (ఎ) వలె. 4-0 వి. బాలకృష్ణన్ 4-30 నుంచి 5-0 వరకు మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 కె. ఎల్. కామకోటి బిళ్లె—నాదస్వరం 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 మద్రాసు (ఎ) వలె 6-20 వీణాధనం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము. అదిగో భద్రాద్రి—భజన విశేషాలేమిటి? కబుర్లు వ్యవసాయగోష్ఠి ప్రకటనలు ధరలు వాతావరణము. 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము- గీతావళి 7-30 పీటీసామ్ములు- నిర్వాహము. ప్రసంగము 7-45 గీతమంజరి (రి) 8-0 తమిళదేశ జానపద గేయాలు కూర్పు-కె. వి. జగన్నాథన్ 8-15 రాగం, తానం, పల్లవి- మాయవరం ఎన్. రాజంఅయ్యర్ 9-0 ఆంగ్లమునవార్తలు 9-15 మద్రాసు (ఎ) వలె 9-20 జి. ఎన్. పంచనాథన్ 10-0 గానమాలిక (రి) 10-30 ముగింపు.

హైదరాబాదు: ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఎమ్. వి. సంపత్ కుమార్ 7-45 తసాదిక్ హుస్సేన్ 8 ఆంగ్లమున వార్తలు 8-15 అతీఫ్ రలూఫ్ 8-25 సితార్-జవీద్ లతీఫ్ 8-40 తసాదిక్ హుస్సేన్ 9 నుంచి 9-15 వరకు ఉర్దూలో వార్తలు.

మ॥ 2-30 భక్తిరస కేగానే (రి) 12-50 మహారాష్ట్రీయన వార్తలు 1 స్త్రీ రంసార్ 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గోష్ఠిగానము (రి) 1-50 నుంచి 2 వరకు తెలుగున వార్తలు.

సా॥ 5-30 బాలవినోదం 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-15 అరీఫ్ రఫూఫ్ 6-25 సితార్ - జవీద్ లతీఫ్ 6-35 తసాదిక్ హుస్సేన్ 6-45 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-45 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8-15 సంసార్ చక్ర-వార్తాసమీక్ష (హిందీ) శ్రీరామశర్మ 8-30 తసాదిక్ హుస్సేన్ 8-50 సితార్ - జవీద్ లతీఫ్ 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 మీరుకోరిన పాటలు (రి) 10-15 ముగింపు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, Madras.

ఒంగోలులో కాలేజీ స్థాపనకు కృపి మునిసిపాల్టీచే 50 వేల విరాళం

చివుకుల శ్రీరామ శర్మగారి ఉదార సహాయం

ఒంగోలు, జూన్ 16: శ్రీ ధారాగోపాలశాస్త్రిగారి (చైర్మన్) అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సమావేశములో ఒంగోలులో స్థాపింపబడనున్న శ్రీ చివుకుల శ్రీరామశర్మ కాలేజికి, రు 50000/- విరాళము యిచ్చుటకు తీర్మానించారు. యీ మొత్తమును, ప్రభుత్వము మంజూరు చేసినది లగాయితు, రీ సం॥లలో సం॥ నకు రు. 10000/ చొ॥న యివ్వబడునని తీర్మానంలో పేర్కొన్నారు.

కాలేజి కమిటీవారికి శ్రీ చివుకుల శ్రీరామశర్మగారు రు. 40000/ రొఖం రూపేణ విరాళ మొసంగుటకు తమ అభిమతమును తెల్పగా, కమిటీవారు, వుత్సాహముతో విరాళమును స్వీకరించుతూ, కాలేజికి శర్మగారి పేరు పెట్టుట ధర్మమని తెలంచి, రానున్న కాలేజికి, "చివుకుల శ్రీరామశర్మ కాలేజి" ఒంగోలు అని నామకరణ మొనర్చారు. కమిటీవారు యీ సంవత్సరమే అష్టకష్టములు పడియైనను కాలేజిని స్థాపింపవలెనని పట్టుదలతో కృషి చేస్తున్నారు. పురపాలక వర్గం వారు మొదటి సంవత్సరం కనీసం 25000/ లైన (10000/- కాకుండా) యిచ్చుదురనియు, దానివలన, యీ సంవత్సరం కాలేజి స్థాపన సుకరంగా వుండునని భావించారు కాని, 10000/ రూ. మాత్రమే మంజూరు అగుటవల్ల, యితర్లతాకూడ కొంతసొమ్ము వసూలు చేయవలసి వచ్చినది. తాలూకాలోనూ పట్టణంలోనూ వుదార హృదయులైనవారు ఒంగోలులో కాలేజి స్థాపనకు సుముఖులుగా వున్నారనియు, భగవత్ అనుగ్రహమున చేసినకృషి వృథా పోదని కమిటీవారు ఆశిస్తున్నారు.

రేపల్లెకాలేజీ కమిటీ

అత్యవసర సమావేశము

రేపల్లెలో కాలేజీ, జూలై మాసములో ఏర్పాటు చేయుటకు, సదరు విషయములో ప్రభుత్వమువారిని, జిల్లా బోర్డువారిని తగు సహాయము చేయవలసినదిగా తీర్మానములు చేసి పంపుటకు కాలేజీ కమిటీ అధ్యక్షులు శ్రీ రాజా మాణిక్యారావు, వెంకటహాయగ్రీవ రావు బహదూర్ జమీందారు (రాచూరు) గారి అధ్యక్షతన 21 తేదీన శనివారం మధ్యాహ్నము 1 గంటకు రేపల్లెలో శ్రీ చంద్రమౌళి భవనములో సమావేశము జరుగునని కమిటీ కార్యదర్శి నూరా నేని వెంకటప్పారావుబహదూర్ గారు వ్రాస్తున్నారు.

విజయవాడ వ్యాయామ కళాశాల

జులై 5 లోపుగా దరఖాస్తులు పంపాలి

విజయవాడ, జూన్ 16: పై కళాశాల జులై 3 వ వారంలో తెరువబడుతుంది. వ్యాయామవిద్యా హైయరుగ్రేడు లోయరుగ్రేడు శిక్షణకు దరఖాస్తులు జులై 5 వ తేదీలోగా అందాలి. హైయరుగ్రేడు శిక్షణకు దరఖాస్తు పెట్టుకు నేవారు టి. యస్. యల్. సి. లేదా ఇంటర్మీడియటు ప్యాసైయుండాలి. లోయరుగ్రేడుకు దరఖాస్తు దారులు యస్. యస్. యల్. సి. ని పూర్తిచేసియుండాలి. కళాశాల ప్రాస్పెక్టస్ దరఖాస్తు పత్రాలు 8 అణాల తిపాలా బిళ్లలు పంపి కార్యదర్శినుండి పడయవచ్చును.

పాకిస్థాన్ విధానంవల్ల తూ. బెంగాల్ నాశనం

అవామీలీగ్ కార్యదర్శి తీవ్ర హెచ్చరిక

లాహోరు, జూన్ 15: తూర్పు బెంగాలులో ప్రతిపక్షవర్గాలకు జెందిన నాయకులను వర్కర్లను దాదాపు వేయిమందిని ప్రజారక్షణ చట్టంక్రింద నిర్బంధించారు. రాజకీయ డిటెన్యూలందరిని విడుదల చెయ్యాలి. పౌరస్వాతంత్ర్యాలను పునరుద్ధరించాలి. ఇలా చేయకపోతే తూర్పు బెంగాలు పరిస్థితులు యిప్పటివలెనే విషమంగా వుంటవి' అని తూర్పుపాకిస్తాన్ ఆవామీలీగ్ కార్యదర్శి ముజిబర్-రహమాను నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

ఆవామీలీగ్ నాయకుడు ఇంకా ఇలా అన్నారు: "క్షామంవల్ల యిటీవల కూల్నా జిల్లాలో 20,000 మంది మరణించారు. బారిసాల్ మున్నగు జిల్లాలప్రజలు దాదాపు క్షామపరిస్థితులనుఎదుర్కొంటూవున్నారు. దక్షతతో వ్యవహరించకపోతే కూల్నా క్షామం కంటె ఘోరక్షామం వస్తుంది. తూర్పు బెంగాలులోని 4½ కోట్ల ప్రజల మాతృభాష బెంగాలీ ఉర్దూతో బాటు ఈ భాషను రాజభాషగా గుర్తించాలి. తూర్పు పాకిస్తాన్ ప్రస్తుత పరిస్థితులు ఇస్లాముకు, పాకిస్థానుకు పరాయలుగా ఉన్నవి. ప్రభుత్వంవారి అసమర్థత వల్లనూ, బెంగాలులో ఉప్పుధర సేరుకు 16 రూ॥ గా వున్నది. డాలర్లు ఆర్జించే జనపారను అక్రమస్థచేస్తున్నారు. విపరీతమైన పన్నులవల్లను, దేశరక్షణను హెచ్చించడానికి కృషిచేయక పోవడం వల్లను దేశం నాశనమైంది.

దేశస్వాతంత్ర్య సంరక్షణ:

అధ్యక్షుడు రాజేన్ బాబు ఉద్బోధ

పైనిటాల్, జూన్ 15: "ప్రపంచంలో శాంతి నెలకొల్పడానికి, గాంధిమహాత్ముడు నిర్దేశించిన మార్గం ద్వారా యిందుకు కృషి చేయడానికి భారతదేశం కంకణం కట్టుకొన్నది" అని రిపబ్లికు అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు నేడు యిక్కడ ప్రకటించారు.

పైనిటాల్ మునిసిపల్ సంఘము, జిల్లాబోర్డు సమష్టిగా సమర్పించిన ఆహ్వానపత్రానికి సమాధానమిస్తూఅధ్యక్షుడు ఇలా అన్నారు: "ప్రపంచంలో శాంతి నెలకొల్పడానికి, స్వతంత్రదేశాల స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి గాంధిమహాత్ముని ఆశయాలను అనుసరించడం తప్ప వేరే మార్గం లేదు. ప్రపంచంలో ప్రతి దేశము శాంతి యేర్పడాలని కోరుతున్నది. కాని ప్రతి దేశం తన పొరుగుదేశాన్ని చూచి భయపడుతూ వున్నది. అనుమాన పడుతున్నది. ఇది సరియైనమార్గం కాదని పేరుగా చెప్పనవసరం లేదు. క్రొత్తగా చేకూరిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనగలిగినప్పుడే భారతదేశం ప్రపంచ శాంతికి దోహదం చేయగలుగుతుంది. ప్రజలు అప్రమత్తులుగా వున్నప్పుడే ఏ దేశమైనా తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొన గలుగుతుంది. గతంలో విదేశీయ దండయాత్రా పరంపరల ధాటికు గురిఅయిన భారతదేశం చరిత్రను నెమరుకు దెచ్చుకుని అప్రమత్తతతో తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. స్వాతంత్ర్యం చేకూరిన నాలుగైదు సంవత్సరాలకు భారతదేశం సర్వతంత్ర స్వతంత్రమైన గణరాజ్యమైంది. కనుక తమ ప్రాణాలు ఒడ్డి అయినా భారతీయులు దేశాభ్యుదయానికి నిరంతరంగా కృషి చేయాలి. అనేక క్లిష్టసమస్యలు యిప్పుడు మనలను ఎదుర్కొంటున్నవి. ప్రస్తుత కష్టాలను తొలగించడం ప్రభుత్వ కర్తవ్యమే. సందేహంలేదు. కాని పరిపాలనాసామర్థ్యం యెంత వున్నప్పటికి ఒక్క ప్రభుత్వంవారు మాత్రమే ఈ కష్టాలన్నిటినీ తొలగించజాలరు. ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడినప్పుడే ఈ సమస్యలు త్వరగా పరిష్కారమవుతవి.

భారతదేశంలోని విదేశి పెట్టుబళ్లు

ఉత్పత్తిదారుల కేంద్రసంఘం సూచన

బొంబాయి, జూన్ 15: భారత పరిశ్రమలలోనికి విదేశీయ పారిశ్రామికులు ప్రవేశించడంవల్ల జాతీయ పరిశ్రమలకు యెంతవరకు లాభంకలిగింది? అనే విషయాన్ని సరిగ్గా నిర్ణయించాల్సిన సమయం వచ్చిందని ఉత్పత్తిదార్ల సంస్థ కేంద్రసంఘం అభిప్రాయపడ్డది. భారతదేశంలో స్థాపితమైన దేశీయ పరిశ్రమలకు, విదేశీయపరిశ్రమలకు విచక్షణచూపకుండా వుండే విధానాన్ని ప్రభుత్వంమార్చి దేశీయ పరిశ్రమల అభివృద్ధికి, దేశీయ సరకుల వ్యాప్తికి భంగం కలిగించే విదేశీయ పెట్టుబళ్లను కంట్రోలు చేయాలని సభ్యవారు అభిప్రాయపడ్డారు. పరిశ్రమలకు రక్షణయిచ్చే సందర్భమున టారిఫ్‌కమిషనుఈవిషయాన్ని శ్రద్ధగా విచారించాలి. ప్రజలు ఉపయోగించే సరుకుల ఉత్పత్తికి విదేశీయులు పెట్టుబళ్లు పెట్టడానికి అనుమతించకూడదు. భారత పరిశ్రమలు మేలురకమైన వస్తువులు తయారుచేయడానికి భారత పరిశ్రమలలో వీలైనంతవరకు విదేశీయ టెక్నిషియన్లను నియమించాలి' అని సంఘంవారు సలహా యిచ్చారు.

రాష్ట్రంలో జైళ్ళపరిస్థితి

మంత్రి ప్రకటన

మద్రాసు, జూన్ 16: "నేను రాజమహేంద్రవరం, బళ్ళారి, సేలంజైళ్ళు చూశాను. అక్కడిపరిస్థితి 1943 కన్న చాలా బాగాఉన్నది. జైళ్లు సంస్కరణ సంఘంవారి నివేదిక అచ్చులోఉంది. ప్రభుత్వం వారు దాన్ని పరిశీలిస్తారు" అని మద్రాసు ప్రభుత్వాలా, జైళ్ళశాఖా మంత్రి కె. పి. కుట్టికృష్ణన్ నాయర్‌గారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. వారు ఇంకా ఇలాచెప్పారు:— "సేలం జైల్లో 150 మంది దాకా శిక్షలుపడ్డ కమ్యూనిస్టు ఖైదీలుఉన్నారు. వారు వారికు అయిదు విజ్ఞప్తులు ఇచ్చారు. అందు ఉరిశిక్షపడిన బాలస్ఎడ దాక్షిణ్యం చూపవలసినదనీ, ప్రాంతీయమైన జైళ్ళకు మార్చిన బంధువులను చూడడానికి వీలుగాఉంటుందనీ, పత్రికలు ధారాళంగా నడ్పనీ చెయ్యాలనీ కోరారు. జైల్లో వారికి 16 ఔన్సులవరకు రేషను, మరిపాల్లు ఔన్సులు ఇతరపదార్థాలు ఇవ్వబడుతున్నవి. మలిజోళ్ళు, విద్యాబోధకూడా కల్పిస్తున్నది. ఇది మంచి ప్రయోజనకారిగా నేఉన్నది. ఖైదీలకు ఇప్పుడు అధికంగానే సౌకర్యాలు ఉన్నవి."

దక్షిణాదికి విద్యుచ్ఛక్తి సప్లయి బందు

కార్మికమంత్రి వి. వి. గిరిగారికి విజ్ఞప్తి

మధుర, జూన్ 14: పాపనాశం, మెట్టూరు, పైకేరా హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజక్టుల కింద పనిచేసే పరిశ్రమలన్నిటికి జూన్ 28 వ తేదీనుంచి విద్యుచ్ఛక్తి సప్లయి పూర్తిగా నిలిపివేయబడుతుందని నేడు తెలిసింది. ఈ ప్రాజక్టుల రిజర్వాయర్లలో తగిన నీరు లేనందువల్ల, డైనమాలను తిప్పటానికి నీరు వదలటానికి వీలు లేకపోయింది. అయితే వైద్యుతివర్షాలు ఇప్పుడే మొదలు పెట్టినందువల్ల, రిజర్వాయర్లు నిండి సప్లయిని నిలిపివేయాల్సిన అవసరం ఉండక పోవచ్చునని భావించ బడుతున్నది. అందుకని 17 వ తేదీనుంచే అనులుజరగవలసిన నిలుపుదల 28 కి మార్చబడ్డది.

విద్యుచ్ఛక్తి సప్లయి ధారాళంగా ఉండాలంటే రిజర్వాయర్లలో నీటి మట్టం 70,80 అడుగులు ఉండాలి. కాని ఇప్పుడు పాపనాశంలో 48 అడుగులు, మెట్టూరులో 15 అడుగులు మాత్రమే ఉన్నవి.

తిరిచ్నాపల్లి ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు ఎస్. కృష్ణమూర్తి, పార్లమెంటు సభ్యులు ఆనందన్ నంబియార్, టి. బి. విఠల్‌రావ్‌లు నేడు ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని కలుసుకుని, విద్యుచ్ఛక్తి 50% సప్లయి నిలుపుదలవల్ల 20 వేల మంది నేతమిల్లు కార్మికులు వారానికి మూడు నాలుగు రోజులు నిరుద్యోగులవుతున్నారనీ, వారికి పరిహారం ఇప్పించాలనీ తెలియజేశారు. మిల్లులు ఆదనపు విద్యుచ్ఛక్తి యంత్రాలను కొనేందుకు కావలసిన సహాయం ప్రభుత్వం చేయాలని వారు వాణిజ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

క్రీడారంగం

రాష్ట్రచదరంగంలో పోటీ: దీక్షిత్ గెలిచే అవకాశం

అనుకోకుండా తిలక్ ఓటమి

మద్రాసు, జూన్ 16: నేటి సాయంత్రం రాష్ట్రచదరంగం పోటీలలో ఎవ్వరూ అనుకోని సంఘటన ఒకటి జరిగింది. ఆంధ్ర నిపుణుడు పి. తిలక్ కె. వి. నీలకంఠన్ చేతి ఓడించబడి చాంపియన్ స్థానానికి వచ్చే అవకాశాన్ని పోగొట్టుకున్నాడు. మరొక ఆంధ్ర నిపుణుడు జి. ఎస్. దీక్షిత్ (పిఠాపురం) ఈ వేళ టి. ఆర్. జయరాంను ఓడించి 10 పాయింట్లను సంపాదించాడు. మొత్తం వచ్చే పాయింట్ల సంఖ్య 12 అయినందువల్లనూ, ఇప్పటికి అందరు పోటీదారులూ కనీసం 2 ఆటల్లో ఓడిపోయి ఉన్నారు కనుకనూ పోటీదారునికి రాగల గరిష్ఠ పాయింట్లను దీక్షిత్ సంపాదించాడు.

మద్రాసు ప్రతినిధి ఎస్. వెంకటరామన్ ఈవేళ టి. ఎస్. కృష్ణన్‌ని ఓడించి మొత్తం 9 పాయింట్లను గెలిచాడు. ఈయన రేపు పి. తియొబాల్డును ఓడిస్తే ఆయనకూ 10 పాయింట్లు వస్తవి. అప్పుడు ఆయనకూ దీక్షిత్‌కీ పోటీపెట్టి చాంపియన్ షిప్పును తేల్చవలసివుంటుంది.

నేటి ఫలితాలు: జి. ఎస్. దీక్షిత్ టి. ఆర్. జయరాంను, టి. ఎస్. నారాయణన్ ఎ. వి. శ్రీరాములనూ, కె. వి. నీలకంఠన్ పి. తిలక్‌నీ, ఎస్. వెంకట్రామన్ టి. ఎస్. కృష్ణన్‌నీ ఓడించారు.

పాయింట్ల వివరాలు:—జి. ఎస్. దీక్షిత్ 10, ఎస్. వెంకటరామన్ 9, ఎస్. సూర్యనారాయణ 8½, పి. తిలక్ 8, టి. ఆర్. జయరాం 6½, జి. కుటుంబరావు 6, పైద్యనాథన్ 5½, శ్రీరాములు 5, గణపతి 4, పి. తియొబాల్డు 4, టి. ఎస్. నారాయణన్ 4½, కె. వి. నీలకంఠన్ 1, టి. ఎస్. కృష్ణన్ 1.

రేపు వెంకటరామన్ తియొబాల్డుతోనూ, తిలక్ సూర్యనారాయణతోనూ ఆడతారు. వెంకటరామన్ డ్రా చేసినా, ఓడినా దీక్షిత్‌కి చాంపియన్‌షిప్ వచ్చేస్తుంది. ఆయన తియొబాల్డును ఓడిస్తే దీక్షిత్‌తో పోటీ వస్తుంది. అందులో ఎవరు ముందు మూడుఆటల్లో గెలిస్తే వారు ఛాంపియన్‌గా ప్రకటించబడతారు.

ఎం. యు. సి. ఫుట్‌బాల్

నేటి సాయంత్రం ఎం. యు. సి. వార్షిక ఫుట్‌బాల్ టూర్నమెంటులో సదరన్ రైల్వేజట్టు మూన్‌లైట్ ఫుట్‌బాల్‌క్లబ్ జట్టును ఓడించింది (3-1). రైల్వేజట్టు తరపున దొరైరాజ్ 1 గోలునూ, పద్మనాభన్ 2 గోలులనూ చేశారు. మూన్‌లైట్ తరపున బాబిల్ గోలు చేశాడు.

అన్ని టెస్టులలోనూ మంకడ్ ఆడతాడు

లండన్, జూన్ 16: 19 వ తేదీన ప్రారంభమయే రెండో టెస్టులోనూ, తరవాత ఇంగ్లండులో జరిగే టెస్టు ఆటలన్నిట్లోనూ ఇండియా జట్టులో ఆడవలసిందే. ఇండియా జట్టు మానేజరు పంకజ్ గుప్తా వినుమంకడ్‌కు అధికారరీత్యా తెలియజేశారు.

ఒలింపిక్ హాకీ జట్టులో మరి ఇద్దరి చేరిక?

మద్రాసు, జూన్ 17: భారతీయ ఒలింపిక్ హాకీజట్టులో సర్వీసెస్ జట్టుకుచెందిన నందీసింగునూ, ఇటీవలే ఒలంపిక్ జట్టులో నుంచి తొలగించబడ్డ మల్‌హోత్రానూ చేర్చుకోవాలని హాకీ ఫెడరేషన్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఐర్లండ్ క్రికెట్

బెల్‌ఫాస్టు, జూన్ 16: బ్రిటన్‌లో పర్యటన చేస్తున్న ఇండియా క్రికెట్ జట్టు ఐర్లండు జట్టుతో ఈవేళ మరొక రెండు రోజుల ఆటను ప్రారంభించింది. మొదటి ఇన్నింగ్సులో ఇండియా జట్టు 8 వికెట్ల నష్టానికి 289 పరుగులను చేసి డిక్లేరు చేసినది. ఘజ్నీర్ 103, మంత్రి 78, గోఫీనాథ్ 33 పరుగులను చేశారు.

ఐర్లండ్ మొదటి ఇన్నింగ్సులో ఆట ముగిసేటప్పటికి 3 వికెట్ల నష్టానికి 60 పరుగులు చేశారు.

కృష్ణాజిల్లా బాడ్మింటన్ పోటీలు

జగ్గయ్యపేట, జూన్ 14: ఇక్కడ జరగబోతున్న కృష్ణాజిల్లా బాడ్మింటన్ టూర్నమెంటుకు డివ్యూటీ తాసిల్దార్ పి. వీరకోటయ్య గారి అధ్యక్షతన టూర్నమెంటు కమిటీ ఏర్పడ్డది. ఎం. వీరభద్రయ్యగారు శిక్రటరీ, ఎం. నరసింహారావు, ఎం. ఏ. సత్తార్ గార్లు జాయింటు సెక్రటరీలు. ఎన్. వెంకట్రావుగారు ట్రెజరరు. జె. ధర్మలింగం, హెచ్. టి. యస్. శ్రీనివాసరావు, డా॥ సర్వయ్యగార్లు వర్కింగ్ కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు.

నరసింహారావు, సర్వయ్య, వెంకట్రావు, సత్తార్, జి. వెంకటేశ్వర్లు గార్లను చందాలు పోగు చేసే సబ్ కమిటీగా వేశారు.

పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెరిట్ కప్పు యివ్వటానికి ఎం. ఎల్. నారాయణగారు అంగీకరించారు.

స్వ. వి.



పక్షిరాజావారి
కంచన
(తెలుగు)
ఇప్పుడు
ఆంధ్రదేశమున అన్ని ముఖ్య కేంద్రాలలోను
ప్రదర్శింపబడుచున్నది.